విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

గురువారం 06 మార్చి 2025 | 8 పేజీలు

దుర్గమ్మా... జీతాలు ఇప్పించమ్మా!

- దుర్గగుడిలో రెండు నెలలుగా పారిశుధ్య కార్మికులకు జీతాలు లేవు
- ఈ-ఫైలింగ్‌లో జాప్యం వల్లే సమస్య
- ప్రతి నెలా జీతాలు ఆలస్యమే...
- ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులు

"ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ ఆలయాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ అద్దంలా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులకు రెండు నెలలుగా జీతాలు చెల్లించక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు."

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కొత్తగా తీసుకువచ్చిన ఈ-ఫైలింగ్ విధానంలో బిల్లులకు అనుమతి మంజూరు చేయడంలో జాప్యం వల్లే ప్రతి నెలా కార్మికులకు వేతనాలు ఆలస్యంగా వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జనవరి, ఫిబ్రవరి నెలల జీతాలను ఇప్పటి వరకు చెల్లించలేదని సమాచారం. దేవస్థానంలో ఏంజెల్ సంస్థ తరఫున 167 మంది పారిశుధ్య కార్మికులు కాంట్రాక్టు -మిగతా 2 లో ...

అక్రమ కేసులు రద్దు చేయండి

- ప్రజాస్వామ్యవాదిగా నిరూపించుకోండి
- సీఎంకు బహిరంగ లేఖ
- సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): ప్రజా ఉద్యమకారులపై గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎత్తివేసి, ప్రజాస్వామిక వాదిగా నిరూపించుకోవాలని బహిరంగ లేఖ ద్వారా సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం దాసరి భవన్ వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో సీఎంకు విడుదల చేసిన బహిరంగ లేఖలో పొందుపరిచిన అంశాలను శంకర్ వివరిస్తూ గత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2019 నుండి 2024 వరకు ప్రజా సమస్యలపై, జీవో 1 రద్దు చేయాలని, ఉద్యమాలు నిర్వహించిన విజయవాడ సీపీఐ, సీపీఎం నాయకులపైన -మిగతా 2 లో ...

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరు : పలిశెట్టి దామోదరరావు

విశాలాంధ్ర-నరసరావుపేట: ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం పోరాడుతుందని ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు అన్నారు. రానున్న కాలంలో కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఏపీ పీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యాలయాన్ని స్థానిక బస్టాండ్ వద్ద దామోదరరావు ప్రారంభించారు. సీపీఐ నాయకుడు, కార్మిక నేత సీహెచ్‌ఎల్ కాంతారావు పేరును భవనానికి -మిగతా 2 లో ...

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : గురువారం సా॥ : 6:19
సహోరి : శుక్రవారం ఉ॥ 5:05

ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

ఎస్పీ సతీష్ కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న మహిళా సాధికారిత వారోత్సవాల్లో భాగంగా గుంటూరు జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో పోలీస్ విభాగ మహిళలకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్స్, మ్యాక్సీవిజన్ హాస్పిటల్స్ వారి సంయుక్త సహకారంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించగా, మహిళా కానిస్టేబుళ్లు, సచివాలయ మహిళా పోలీసులు, జిల్లా పోలీస్ కార్యాలయ -మిగతా 2 లో ...

మహిళా సాధికారత లక్ష్యం

- మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేద్దాం
- మహిళా భద్రత, సాధికారతను ప్రతిబింబించేలా స్టాళ్ల ఏర్పాటు
- డీఆర్‌డీఏ, మెప్మా తదితర విభాగాల కార్యక్రమాలు
- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా భద్రత, సాధికారతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాయని.. వివిధ పథకాలు, కార్యక్రమాల ఫలాలను స్త్రీ శక్తికి చేరువచేసి, వారిని సమగ్రాభివృద్ధి దిశగా నడిపించేలా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేద్దామని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా -మిగతా 2 లో ...

మెరుగైన పారిశుధ్యానికి
పర్యవేక్షణ అవసరం

(మొదటి పేజీ తరువాయి)

దుర్గమ్మా... జీతాలు ఇప్పించమ్మా!

విధానంలో పని చేస్తున్నారు. వీరి జీతాల బిల్లులను ప్రతి నెలా ఈ-ఫైలింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంది. ఆ విధంగా అప్‌లోడ్ చేసిన వాటిని ఈవో పరిశీలించి అప్రువల్ చేయాల్సి ఉంది. సకాలంలో బిల్లులు అప్‌లోడ్ చేసినా అప్రూవ్ చేయడంలో జాప్యం వల్ల ప్రతి నెలా జీతాల చెల్లింపులు ఆలస్యమవుతున్నాయని తెలుస్తోంది. ఈ క్రమంలో గత ఏడాది అక్టోబర్ నెల జీతం నవంబర్ 15వ తేదీన, నవంబర్ నెల జీతం డిసెంబర్ 20వ తేదీన, డిసెంబర్ నెల జీతం ఈ సంవత్సరం జనవరి 8వ తేదీన కార్మికుల బ్యాంకు ఖాతాల్లో పడినట్లు తెలిసింది. జనవరి, ఫిబ్రవరి నెలల జీతాలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. ప్రతి నెలా జీతాలు ఆలస్యం కావడం, రెండు నెలలుగా అసలు జీతాలు రాకపోవడంతో కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

జాప్యం అందుకేనా..

దేవదాయ శాఖ అదనపు కమిషనర్ ప్రస్తుతం దుర్గగుడి ఈవోగా కూడా ఉన్నారు. ఆయన అటు దేవదాయ శాఖ పనుల్లో, ఇటు దుర్గగుడి కార్యకలాపాల్లో నిత్యం బిజీగా ఉంటున్నారు. అందువల్ల ఈ-ఫైలింగ్‌ను పరిశీలించి కార్మికుల జీతాలను సకాలంలో చెల్లించేందుకు అప్రువల్ ఇవ్వడం లేదని తెలిసింది. కార్మికుల జీతాల బిల్లులతోపాటు దేవస్థానానికి సంబంధించిన మరికొన్ని బిల్లులు కూడా పెండింగ్‌లోనే పడిపోతున్నాయని సమాచారం. అదే సమయంలో కొందరు పలుకుబడిన వ్యక్తులకు సంబంధించిన బిల్లులు మాత్రం సకాలంలో పూర్తి చేస్తున్నారని, కార్మికుల విషయంలోనే నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు ఇంద్రకీలాద్రిపై వినిపిస్తున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తమకు వేతనాలు చెల్లించాలని కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు కోరుతున్నారు.

అక్రమ కేసులు రద్దు చేయండి

52 కేసులు), అమరావతి రైతు ఉద్యమకారుల పైన, చేతివృత్తుదారుల పైన రాష్ట్రవ్యాప్తంగా అనంతపురం నుండి శ్రీకాకుళం వరకు, అక్రమ కేసులు పెట్టి వేధించిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం చంద్రబాబు నాయుడు అక్రమ కేసులు ఎత్తివేస్తానని, సాక్షాత్తూ అసెంబ్లీ లో 'పవర్ ప్రజెంటేషన్' ఇచ్చారని గుర్తు చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల బృందంతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి ప్రజా ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరామన్నారు. అధికారంలోకొచ్చి 11 నెలలు అయినా, నిర్ణయం తీసుకోని కారణంగా ఇచ్చిన వాగ్దానం మేరకు, మార్చి 7న జరిగే మంత్రివర్గ క్యాబినెట్ సమావేశంలో చర్చించి, వైసిపి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటుగా, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు, హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితకు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు, కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మి శా కు పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు కు ఈ బహిరంగ లేక ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులు పరుచూరి రాజేంద్ర, లంకా గోవిందరాజులు, చేతివృత్తుదారుల సామాఖ్య అధ్యక్షులు తాడి పైడయ్య, సమితి సభ్యులు కొట్టు రమణారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరు

పెట్టడం అభినందనీయమన్నారు. మహిళా ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సెలవులు మంజూరు చేయాలని, ప్రభుత్వంలో విలీనమైన ఆర్టీసీ ఉద్యోగులకు రావలసిన బకాయిలు, ఇతర సౌకర్యాల కల్పించాలని ప్రభుత్వాన్ని దామోదరరావు డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్య మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామన్నారు. నూతన భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ జండాను దామోదరరావు ఎగురవేశారు. ప్రముఖ డాక్టర్ సి.గౌతమ్ రిబ్బన్ కట్ చేశారు. ముందుగా యూనియన్ కార్యాలయం వద్ద నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆపై మార్కెట్ యార్డులో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జోనల్ అధ్యక్ష కార్యదర్శులు బాబు శామ్యూల్ రమేశ్, ప్రముఖ న్యాయవాది సీజే ప్రతాప్, టీడీపీ నాయకుడు వాసిరెడ్డి రవి, మహిళా నాయకులు కనుమూరి లక్ష్మి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ముప్పాళ్ల కోటేశ్వరరావు, నాయకులు మందపాటి శంకర్రావు, ఖాజా, రావు, ఆసిఫ్, అనురాధ, ఏఐటియుసి నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, ప్రజానాట్యమండలి నాయకులు రామారావు, చిన్న సైదా పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

మహిళా సిబ్బంది, పోలీసుల కుటుంబ సభ్యులు(మహిళలు) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ దీక్ష, అదనపు ఎస్పీ(ఏఆర్) హనుమంతు, మహిళ పోలీస్ స్టేషన్ డీఎస్పీ సుబ్బారావు, సౌత్ సబ్ డివిజన్ డీఎస్పీ బానోదయ, ఆర్ఐ శ్రీహరి రెడ్డి, పోలీస్ యూనిట్ హాస్పిటల్ డాక్టర్ ఎస్తేరు రాణి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు మూస పద్ధతులు వీడాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : మహిళలు మూస పద్ధతులను విడనాడాలని, దేశ నిర్మాణంలో చురుకుగా పాల్గొనాలని, హింస, దోపిడీ, వివక్ష లేని సమాజాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఎంతైన ఉందని ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్‌లోని అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఐపీఎస్) కె.జి.వి.సరిత స్పష్టం చేశారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బుధవారం డివిజనల్ ఆడిటోరియంలో మహిళల భద్రత, భద్రత, ఆత్మరక్షణ అనే అంశంపై విజయవాడ డివిజన్ సిబ్బంది ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అమె మాట్లాడుతూ మహిళల విశ్వాసం, సాధికారత కోసం ఆత్మరక్షణ శిక్షణ, శారీరక దృఢత్వం, భావోద్వేగ స్థితిస్థాపకత యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ప్రధానంగా సైబర్ నేరాలు,మహిళలను లక్ష్యంగా చేసుకునే మోసాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.మహిళల భద్రత కోసం 24/7 అందుబాటులో ఉన్న తాజా హెల్ప్‌లైన్‌ల ఉయోగించుకొవాలన్నారు.సురక్షా కమిటీలు ప్రారంభించడం, హాట్‌స్పాట్ గుర్తింపు కోసం డ్రోన్,సిసిటీవి నిఘా,మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాలను అరికట్టడానికి క్లౌడ్ పెట్రోలింగ్‌తో సహా ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్‌లో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో రూఫస్ కుంగ్-ఫు టీమ్ మరియు భారత్ స్కౌట్స్ & గైడ్స్ స్వీయ-రక్షణ పద్ధతుల యొక్క ఆకర్షణీయమైన ప్రదర్శనను కూడా ప్రదర్శించారు.ఈ సమావేశంలో సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ కట్టా ఆనంద్, ఏపిఓలు పి.మల్లీశ్వరి, సోపన్ విశ్వనాథ్ ఫాడ్, మహిళా సిబ్బంది, భారత్ స్కౌట్స్ & గైడ్స్,పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యమే మహిళలకు బలం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : నిత్యం బాధ్యతలతో, కుటుంబ పరమైన ఒత్తిళ్లతో ఉండే మహిళా ఉద్యోగులకు ఆటపాటలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని, మరింతగా బాధ్యతగా వ్యవహరించడానికి చురుకుగా పనిచేయడానికి కావలసిన శక్తినిస్తాయని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఎన్జీజిఓ రాష్ట్ర మహిళా విభాగం నిర్వహిస్తున్న క్రీడలకు పెద్ద ఎత్తున మహిళా ఉద్యోగుల నుంచి స్పందన రావడం ఆనందంగా ఉందని ఏపీజేఏసీ చైర్మన్ ఏపీ ఎన్జీజీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి అన్నారు. గాంధీనగర్ ఎన్జీజీవో హెూం లో జరుగుతున్న రెండో రోజు మహిళా ఉద్యోగుల ఆటలు పోటీల సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు మానసిక ధైర్యం, ఆహ్లాదకర జీవితం అవసరమని, ఆ శక్తిని ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా, సంఘం ద్వారా పొందుతారని తెలిపారు. మహిళా ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలను ఎన్జీజీవో సంఘం గతంలోనూ, ఇప్పుడు పరిష్కారం చేసిందని ఇక ముందు కూడా మహిళా ఉద్యోగులు స్వేచ్ఛగా మంచి వాతావరణంలో ఉద్యోగం చేసుకునేలా ఎన్జీజివో సంఘం కృషి చేస్తుందని తెలిపారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదుర్కొనే అనేక ఇబ్బందులు అధిగమించడానికి సంఘం వారికి తోడుగా ఉంటుందని తెలిపారు.ఎన్జీజీవో సంఘం నిర్వహిస్తున్న క్రీడోత్సవంలో భాగంగా రెండో రోజైన బుధవారం ఎన్జీజీవో హెూంలో క్యారమ్స్,చెస్,వ్యాసరచన పోటీలను ప్రారంభించారు.ఈ పోటీలలో వివిధ శాఖలకు సంబంధించిన మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.గురువారం నాటి కార్యక్రమంలో ఎన్జీజీవో హెూం లో సాయంత్రం 6 గంటల నుండి పాటల పోటీలు,నృత్య పోటీలు నిర్వహిస్తున్నామని, అన్ని పోటీలు లాగానే వీటికి కూడా మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని రాష్ట్ర మహిళా విభాగం చైర్మన్ నిర్మల కుమారి కన్వీనర్ మాధవి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకునే ముగింపు కార్యక్రమం ఈనెల 8న విజయవాడ ఎన్జీవో హెూం లో జరిగే కార్యక్రమంలో విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని ఈ సమావేశానికి బీసీ సంక్షేమ శాఖమంత్రి సవిత, కమిషనర్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ రేఖ రాణి ఐఏఎస్,షరీన్ ఐపీఎస్ మహిళా విభాగం నాయకురాలు తదితరులు పాల్గొంటారని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మహిళా సాధికారత లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాస్థాయిలో వేడుకల నిర్వహణకు సంబంధించి దిశానిర్దేశం చేసేందుకు రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వేడుకల నిర్వహణకు సూచనలు చేశారు. ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా వివిధ శాఖల సమష్టి భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, పీవో-యూసీడీ వెంకటరత్నం, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డా. ఎన్టీఆర్ వైద్యసేవ సమన్వయకర్త డా. జె.సుమన్, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, ఏసీపీ కె.లతాకుమారి, ఎల్‌డీఎం కె.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

విద్యార్జనకు ఆర్థిక స్థిరత్వం అవసరం : ఎమ్మెల్యే వర్ల

విశాలాంధ్ర-పమిడిముక్కల: విద్యావంతులకు ఉన్నత విద్య అభ్యసించుటకు ఆర్థిక స్థిరత్వం అవసరమని దానితో వారి కెరీర్ పురోగతికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని ఎమ్మెల్యే వర్ల కుమార రాజా అన్నారు.బుధవారం తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య మరియు చెరకు రైతుల సిద్దార్థ డిగ్రీ కళాశాల ఉయ్యూరు కాలేజీ విద్యార్థులకు సిద్దార్థ అకాడమీ వారు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శివనాథ్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాన్ని సమర్థవంతంగా మలుచుకోనుటకు అవసరమైన జ్ఞానం మరియు నైపుణ్యాలకు విద్య అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల డైరెక్టర్ జి.జె.పి.వినయ్ కుమార్, ప్రిన్సిపాల్ జె.బుచ్చిరెడ్డి ఎన్.వసంత రావు స్థానికులు విద్యార్థులు పాల్గొన్నారు.

చోరీలపై అప్రమత్తం : సీఐ సలాం

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీసీయస్ అబ్దుల్ సలాం అన్నారు. క్రైమ్ ఏడీసీపీ రాజారావు ఆధ్వర్యంలో బుధవారం కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్‌కే.రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ వాసులకు సౌత్ డివిజన్ సీసీయస్ సీఐ అబ్దుల్ సలాం దొంతనాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా జాగ్రత్త పడాలన్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా 100, 112కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. దొంగతనాల నిర్మూలనకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో దొంగతనాలు చేయడానికి భయపడతారని, అలాగే అసంఘటిత కార్యకలాపాలు నివారించడానికి అవకాశం ఉంటుందని అవగాహన కల్పించారు. ఊరు వెళ్లే సమయంలో లోకల్ పోలీస్ వారికి సమాచారం అందించి, ఎల్‌హెచ్‌యంఎస్ (లాక్ హౌస్ మానిటరింగ్ సిస్టిమ్) యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉపాధి లక్ష్యం

కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో వేతనదారులకు పని కల్పించడంలోనూ, దినసరి వేతనం రూ. 300 వచ్చేలా చూడటంలోనూ నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి డ్వామా అధికారులతో కలిసి ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బందితో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరుతెన్నులతో పాటు సగటు రోజువారీ వేతనాలు, గ్రామాల వారీగా వేతనదారుల హాజరు, వారికి అందుతున్న వేతనం తదితరాల్లో పురోగతిని సమీక్షించారు. సగటు వేతనం విషయంలో పరిస్థితి మెరుగుపడిందని.. వీలైనంత ఎక్కువ మందికి పని కల్పించడంలో పురోగతి చూపాలన్నారు. రోజుకు సగటున రూ. 300 పొందే హక్కు వేతనదారులకు ఉందని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. వీలైనంత ఎక్కువ మందికి పని కల్పించాలని, పథకం కింద చేపట్టేందుకు గ్రామాభివృద్ధి, వ్యక్తిగత, సామాజిక పనులను గుర్తించాలని సూచించారు. వేసవి నేపథ్యంలో ఉదయాన్నే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని, వేతనదారులకు తాగునీరు అందుబాటులో ఉంచేలా చూడాలని ఆదేశించారు. ఉపాధి పనులపై ప్రతివారం జిల్లాస్థాయిలో సమీక్ష చేస్తున్నామని, ఇదేవిధంగా ఎంపీడీవోలు మండలస్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, క్షేత్రస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.ఈ సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, సీపీవో వై.శ్రీలత, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్ని పీడిస్తున్న ఫైనాన్స్‌లు !

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: గ్రామాల్లో ప్రైవేటు ఫైనాన్సు, మైక్రో ఫైనాన్స్ కంపెనీల ఆగడాలు రోజురోజుకు మితి మిరుతున్నాయని ప్రజల ఆవేదన చెందుతున్నారు. ఫైనాన్స్ కంపెనీలు వీరికి పెట్టిన టార్గెట్ లను పూర్తి చేయడానికి రోజువారీ కూలి చేసుకుని బ్రతికే ఏరియాలను వీరు టార్గెట్ చేస్తున్నారు. ఒకప్పుడు డ్వాక్రా సంఘం ద్వారానే రుణాలు పొందవచ్చు అనుకునే ఈ పల్లెల్లోని ప్రజలు కోవిడ్ మహమ్మారి వలన లాక్ డౌన్ విధించడంతో పనులు లేక చిన్న చితక అప్పులు చేసుకుని జీవనం సాగించారు. లాక్ డౌన్ తర్వాత వీరికి పనులతో పాటు తీసుకున్న అప్పులు కూడా వడ్డీలతో కలిపి ఒక్కసారిగా మీద పడటంతో జనాలు ఈ ప్రైవేటు ఫైనాన్స్ వలయంలోకి మెల్లిగా వెళ్లి ఇరుక్కున్నారు. తర్వాత గుడివాడ నగరంలో పుట్టగొక్కుల పుట్టుకొచ్చిన ప్రైవేటు ఫైనాన్స్, మైక్రో ఫైనాన్స్, వారం వాయిదాల ఫైనాన్స్ కంపెనీల వారు గుడ్లవల్లేరు మండలంలోని ఈ రోజువారీ పనులు చేసుకుని జీవనం సాగించే కుటుంబాల పై ఒక్కసారిగా దండయాత్ర చేసి ఒక అర్హత, సిబిల్ స్కోర్, తీసుకున్న అప్పు కనీసం కట్టుకోగలరా?, లేరా? అనేవి ఏమి చూడకుండా విచ్చలవిడిగా లోన్‌లు చేశారు. అప్పులు తీసుకున్న వారు ఆదాయం ఉనన్ని రోజులు క్రమం తప్పకుండా వాయిదాలు కడుతున్నారు. ఆదాయం లేని రోజు వాయిదా కట్టడం కష్టమైతే ఫైనాన్స్ కంపెనీ రికవరీ ఏజెంట్లు ఇళ్ళ వద్ద బైఠాయించి కూర్చుని నానా రాద్ధాంతం చేసి అర్ధరాత్రి వరకు దౌజర్యానికి పాల్పడుతున్నారని భాదితులు ఆవేదన చెందుతున్నారు. ఒక్కొక ఏజెంట్ అయితే మహిళలు వృద్దులు అని కూడా చూడకుండా దృభాషలాడుతునారని ఆవేదన చెందుతున్నారు. వాయిదా కట్టడం ఆలస్యమైతే కంపెనీ షరతుల ప్రకారం పెనాల్టీ వెయ్యవచ్చు. లేని పక్షంలో న్యాయపరంగా కస్టమర్ పై కేసు వెయ్యవచ్చు. కానీ ఆ పద్ధతులను తుంగలో తొక్కి ఇళ్ళ వద్ద ధౌర్జన్యాలకు పాల్పడుతున్నారు రికవరీ ఏజెంట్లు. ఇదిలా ఉంటే ఒకరి తర్వాత ఒకరు అనవసరానికి లోన్ లు ఇచ్చే సరికి, తీసుకున్న వారు ఒక్కరోజుకు సగటు ఒక్కో కుటుంబం 4000 నుండి 5000 వరకు కట్టవలసి వస్తుంది. రోజువారీ కూలిపని చేసుకుని కుటుంబాన్ని పోషించుకునే వారు ఇన్ని అప్పులు ఎలా కట్టలో తెలియక మానసిక ఆందోళన చెంది ఆత్మహత్యలకు పాల్పడిన ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు.

కాజలో యువకుడి హత్య

విశాలాంధ్ర-కూచిపూడి: కాజలో పాత కక్షలు నేపథ్యంలో యువకుడిని హత్య చేసి బెయిలీబ్రిడ్జిసమీపంలోని అయినంపూడి డ్రైన్ లో పడవేసినసంఘటన బుధవారం వెలుగు చూసింది. కూచిపూడి ఎస్ఐ ఎం సుబ్రహ్మణ్యం ఘటన స్థలానికి చేరుకొని విచారణ నిర్వహించారు. హతునితల్లి రాజులపాటి రామలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ గ్రామానికి చెందిన రాజులపాటి బిక్షాలు కుమారుడు రాజులపాటి వీర వెంకటరాజేష్ (27) లో గత నెల 26న అన్నదానం కార్యక్రమానికి వెళ్ళగా అక్కడజోగి శివ, మధుసూదన్ రెడ్డి, బొల్లా శ్రీను, తాతా హరికృష్ణ లతో గొడవ పడిన సందర్భంగా ఘర్షణ జరిగింది. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి కూచిపూడి పోలీస్టేషన్లో కేసు నమోదు చేశాడు. ఈ నేపథ్యంలో శివరాత్రి రోజు జరిగిన సంఘటన రాజీ చేసుకుంటామని ఈనెల నాలుగవ తారీఖున హరికృష్ణ ఫోన్ చేసి తన దగ్గరికి పంపమనడంతోతన కుమారుడురాజేష్. భరత్ అనే వ్యక్తిమోటరు సైకిల్.పై వెళ్లినట్లు ఆమె పేర్కొన్నారు. ఆనలుగురు ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం తన కుమారుడి పై దాడి చేసిహత్య చేసి అయినంపూడి డ్రైన్ లో. పడవేసినట్లు ఆమె ఫిర్యాదు చేశారు ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు సెక్షన్ 103, 238,115(1) 61(2) ఆర్/డబ్ల్యు 3(5) గా కేసు నమోదు చేశారు.బందరు నుంచి క్లూస్ టీం వచ్చి వివరాలు సేకరించారు. సంఘటన స్థలాన్ని గుడివాడ డి.ఎస్.పి ధీరజ్ వినీల్, పామర్రు సిఐ వి సుభాకర్ పరిశీలించారు.డ్రైన్ లోంచి శవాన్ని బయటకు తీసి మధ్యవర్తుల సమక్షంలో శవపంచనామా నిర్వహించి, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం బందరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. హత్యకు గురైన రాజేష్ కు తల్లి, చెల్లి ఉన్నారు.

కాంగ్రెస్ నేత వెంకట్రావుకు అంతిమవీడ్కోలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: డీసీసీ కార్యదర్శి, విస్సన్నపేటకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత లక్కిపోగు వీర వెంకట్రావు(జీటీటీ)కు బుధవారం అంతిమసంస్కారం నిర్వహించారు. ఏఐసీసీ ప్రతినిధి పరసా రాజీవ్‌రతన్‌తో పాటు వివిధ రాజకీయపార్టీలకు చెందిన పలువురు నేతలు ఆయన మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. కాంగ్రెస్ నేతగా వెంకట్రావు పార్టీ అభివృద్ధి, పలు ప్రజా సమస్యలపై స్పందించిన విధానాలను ఈ సందర్భంగా కొనియాడారు.

వివాహిత అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటకు చెందిన వివాహిత మహిళ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందారు. స్థానిక కొత్తపేటకు చెందిన టి.శివపార్వతి అనే మహిళ మంగళవారం సాయంత్రం ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నం చేసినట్లు పేర్కొంటూ కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించటంతో హుటాహుటిన విజయవాడ తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించగా, పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని శవపంచనామాకు తరలించారు. కుటుంబ కలహాలే ఆమె మృతికి కారణమని పలువురు స్థానికులు తెలిపారు.

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌పై కేసు నమోదు

విశాలాంధ్ర-గంపలగూడెం : జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్సీ దువ్వాడ . శ్రీనివాస్ పె ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల జనసేన పార్టీ అధ్యక్షులు చింతలపాటి. వెంకట కృష్ణమాట్లాడుతూ గౌరవప్రదమైనటువంటి హోదాలో జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మీద నిరాదరణ ఆరోపణలు చేసి వ్యక్తిగత కారణాలు చూపుతూ సామాజిక మాధ్యమాల్లో దువ్వాడ శ్రీనివాస్ అనుచితమైన పోస్టులు చేసినందుకు ఆయన మీద కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఉట్టికుంట కృష్ణ, మండల అధ్యక్షులు చింతలపాటి. వెంకట కృష్ణారావు, బత్తుల. గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులదే బాధ్యత : ఎస్ఐ నరేష్

విశాలాంధ్ర నందిగామ:- మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులే బాధ్యత వహించాలని నందిగామ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ అన్నారు బుధవారం స్థానిక మధిర రోడ్డులో ఇంటర్ విద్యార్థులు రాష్ డ్రైవింగ్ చేస్తూ త్రిబుల్ డ్రైవ్ ఏ కాకుండా నలుగురిని ఎక్కించుకొని ఒకే బైక్ పై రావడానికి గమనించిన ఆయన వెంటనే వారిని నిలువరించి వారికి పలు సూచనలు చేశారు పలువురికి జరిమానాలు విధించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు నడిపిన, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన,ర్యాష్ డ్రైవింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని సూచించారు మైనర్లకు వాహనాలు అందించే తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ కు రావాల్సి ఉంటుందని ప్రతిరోజు పరిశీలన చేస్తానని అన్నారు కాలేజీలు నందిగామ పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో గస్తీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఎవరైనా రూల్స్ అధికమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

బెజవాడలో పీడీ యాక్ట్ తొలి కేసు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: పీడీ యాక్ట్ కింద బెజవాడలో తొలి కేసు నమోదైంది. ముత్తుపదార్థాల విక్రయాలు, గంజాయి సేవించడం, నేరాలకు చేయడం వంటి ప్రమాదకర నేరస్థుడు కొండ రమేష్ అలియాస్ చిన్నా చిచ్చాను పీడీ యాక్ట్ కింద అరెస్టు చేశారు. చిట్టినగర్‌కు చెందిన కొండ రమేష్ అలియాస్ చిన్న చిచ్చా(22) గంజాయి సేవించడం, విక్రయాలు, రవాణా చేయడం వంటి నేరాలకు పాల్పడ్డాడు. ఇతని పై విజయవాడ టూటౌన్‌లో రెండు, భవానీపురంలో రెండు, మైలవరం, జి.కొండూరు పోలీస్ స్టేషన్‌ల్లో ఒక్కొక్క ఎన్డీపీఎస్ కేసులు ఉన్నాయి. ఇవే కాక నగరంలో వివిధ పోలీస్‌స్టేషన్‌లు, కృష్ణాజిల్లా, విశాఖపట్నంలో దొంగతనాలు, రాబరీ కేసులు మొత్తం 34 కేసులు ఉన్నాయి. ప్రమాదకర నేరస్థుడిగా గుర్తించి విజయవాడ సీపీ రాజశేఖరబాబు ఆదేశాల పై పీఐటీ ఎన్డీపీఎస్ యాక్ట్ 1988 ప్రకారం పీడీ యాక్ట్ అమలు చేయమని ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఎక్సైజ్, రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం కొండ రమేష్ అలియాస్ చిన్నా చిచ్చాను గత నెల 28వతేదీన రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఏడాది వరకు బెయిల్ రాదని పోలీసులు తెలిపారు.

పీ4 లక్ష్యం పేదరికం లేని సమాజం

8 నుంచి 18 వరకు సచివాలయ సిబ్బంది ద్వారా కార్యక్రమం : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ : పేదరికం లేని సమాజ నిర్మాణం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్ (పీ4) సర్వేకు రూపకల్పన చేయడం జరిగిందని, ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లతో వర్చువల్‌గా పీ4 సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ నెల 6, 7 తేదీల్లో రెండురోజుల పాటు మాస్టర్ ట్రైనర్లుగా ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తమ పరిధిలోని గ్రామ లేదా వార్డు సచివాలయ సిబ్బందికి సర్వేపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. టెక్ మాడ్యూల్‌తో పాటు సర్వే విధానాన్ని క్షుణ్ణంగా వివరించాలన్నారు. పేదరికాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చేపడుతున్న కార్యక్రమాలకు అదనంగా సామాజికంగా, ఆర్థికంగా పైన ఉన్న కుటుంబాలు సామాజిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా ప్రోత్సహించడం పీ4 విధానం లక్ష్యమని వివరించారు. పేదల అవసరాలను గుర్తించి.. వారి సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ఈ సర్వే దోహదం చేస్తుందని.. కుటుంబాలు ప్రస్తుతం అందుకుంటున్న పథకాలపై ఈ సర్వే ఎలాంటి ప్రభావం చూపదని స్పష్టం చేశారు. సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా ఇంటి అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన ప్రణాళికల రూపకల్పనకు వీలవుతుందన్నారు. ఈ సమాచారాన్ని కుటుంబాలకు వివరించి.. కుటుంబ వివరాలతో పాటు వివిధ సామాజిక, ఆర్థిక పరామితుల కచ్చితమైన సమాచారాన్ని యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కుటుంబాలకు ఏవైనా అపోహలు ఉంటే తొలగించి, సర్వేను పది రోజుల్లో పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు. అన్ని సమన్వయ శాఖల సమష్టి భాగస్వామ్యంతో సర్వేను విజయవంతంగా పూర్తిచేసేందుకు క్షేత్రస్థాయి అధికారులు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీవో వై.శ్రీలత, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, జిల్లా పరిశ్రమల అధికారి బి. సాంబయ్య, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ది స్వశక్తి మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నెం. జి.3069

డోర్ నెం. 40-4-5ఎ, జాస్తి వెంకటరత్నం వీధి, లబ్బీపేట, విజయవాడ-520 010.
ఫోన్: 0866-2472530, 2472630

మహాజన సభ నోటీసు

(ఎ తరగతి సభ్యులకు మాత్రమే)

ది స్వశక్తి మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ **లిమిటెడ్** (నెం.జి 3069) డోర్ నెం. 40-4-5ఎ, జాస్తి వెంకటరత్నం వీధి, లబ్బీపేట, విజయవాడ-520 010, వారి మహాజనసభ సమావేశము **ది. 22-03-2025 శనివారము ఉదయం 10 గంటలకు** బ్యాంకు కార్యాలయ ఆవరణలో ఉదహరించిన అంశములను చర్చించుటకు ఏర్పాటు చేయడమైనది. కావున ఈ బ్యాంకు నందలి 'ఎ' **తరగతి** సభ్యులందరూ మహాజన సభలో పాల్గొని మహాజన సభను జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది.

చర్చనీయాంశములు

1. వాయిదా మీరిన బకాయిల జాబితాలను సమీక్షించుట.
2. పాలకవర్గము వారిచే మంజూరు చేయబడిన సభ్యత్వములను ఆమోదించుట.
3. పాలకవర్గము వారిచే వాపసు చేయబడిన షేర్లను అమోదించుట.
4. పాలకవర్గము వారిచే సభ్యులకు మంజూరు చేయబడిన ఋణములను సమీక్షించుట.
5. 2025-2026 సం॥నకు బ్యాంకు లెక్కలు తనిఖీ చేయుటకు, స్టాట్యూటరీ ఆడిటర్ మరియు కాన్‌కరెంట్ ఆడిటర్‌లను నియమించి, వారి ఫీజులను నిర్ణయించుట.
6. బ్యాంకు బైలాలో చేసిన మార్పులు మరియు చేర్పులను ఆమోదించుట.
7. బ్యాంకు ఋణపాలసీలో చేసిన మార్పులు మరియు చేర్పులను ఆమోదించుట.
6. ఛైర్మన్‌గారి అనుమతితో ప్రవేశపెట్టబడు ఇతర విషయములు

పాలకవర్గం వారి అనుమతితో...

విజయవాడ **వల్లభనేని రవి**
ది.05-03-2025 **ముఖ్య కార్యనిర్వహణాధికారి**

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సమస్యల పరిష్కారానికి బాధ్యతగా పని చేస్తాం

విశాలాంధ్ర-పెడన : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అత్యంత బాధ్యతాయుతంగా పనిచేస్తుందని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు పి. రాము అన్నారు. పెడన మున్సిపాలిటీ పరిధిలోని వార్డు సచివాలయ ఉద్యోగులు రాము సమక్షంలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంలో సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక షాదీఖానాలో బుధవారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాము మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు పలు సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. తమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ జరిపిన కృషి వల్లే గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను పరీక్ష లేకుండానే క్రమబద్ధీకరించడం జరిగిందని అన్నారు. సంఘ జిల్లా కార్యదర్శి డి వి వి ఎస్ వరప్రసాదరావు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులకు సరైన దిశ నిర్దేశం లేదని అన్నారు. వారికి జాబ్ చార్ట్ లేదన్నారు. ఎవరు బాసో తెలియని అయోమయ పరిస్థితుల్లో సచివాలయ ఉద్యోగులు ఉన్నారని అన్నారు. వారి ప్రమోషన్లు జీతాల పెంపు జాబ్ చార్ట్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు. ఈ సమావేశం అనంతరం పెడన పట్టణ వార్డు సచివాలయాల ఉద్యోగుల సంఘానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షులుగా పృధ్వి. రవికుమార్, కార్యదర్శిగా అబ్దుల్ సమద్, ఉపాధ్యక్షురాలుగా మువ్వల. మానస వీణ, కోశాధికారిగా మల్లెల శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా గుంటూరు శివకుమార్, కమిటీ మెంబర్లుగా బత్తిన రమ్య,కట్టా. మణికంఠ, పజిల్లున్నీసా బేగం నియమితులయ్యారు.

సుబ్రహ్మణ్యేశ్వరునికి వెండి తొడుగు బహూకరణ

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి శ్రీహరిహర పుత్ర అయ్యప్పస్వామి క్షేత్రంలోని ఉపాలయంలో శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామికి దాతలు వెండి తొడుగును బహూకరించారు. నంబూరి శ్రీనివాసరావు దంపతులు కిలో వెండిని అందచేయగా, యడవల్లి కృష్ణచైతన్య, కంచర్ల పాండురంగదాసు, పండమనేని విమల, కూరపాటి వెంకట రాజశేఖర్ లు మరో కిలో వెండిని అందచేశారు. రూ.రెండు లక్షల విలువైన వెండితో స్వామివారికి తొడుగును తయారుచేసి బుధవారం ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి ఆలయ కమిటీ పెద్దలకు అందచేశారు.

హోంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: హోంగార్డ్ కుటుంబానికి సీపీ రాజశేఖరబాబు ఆర్థిక సాయం చేశారు. సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డ్ రాజేష్ పనిచేస్తున్నారు. పదేళ్ల

కుమారుడు గత నెల 26దీన బాత్రూమ్ వెళ్తూ ప్రమాదవశాత్తు వాటర్‌హీటర్‌పై పడ్డాడు. బాలుడి మార్మాంగం వద్ద తీవ్ర గాయాలైయ్యాయి. ఆస్పత్రికిలో చికిత్స అందిస్తున్నారు. బాలుడికి మెరుగైన వైద్యం కోసం అడ్మిన్ డీసీపీ కేజీవి సరిత, పరిపాలనా సిబ్బంది కలిసి రూ.50 వేలు, వెల్ఫేర్ ఫండ్ నుంచి రూ.25వేలు, ఎన్టీఆర్ జిల్లా పోలీసు గ్రుప్ నుంచి రూ.25వేలు, మొత్తం రూ.1లక్షలు సీపీ రాజశేఖరబాబు హోంగార్డ్ రాజేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ కేజీవి.సరిత, హోంగార్డ్ ఆర్.ఐ.కే.సుధాకరరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ అసోయేషన్ అధ్యక్షులు ఎం.సోమయ్య, పరిపాలనా విభాగ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగాధర్, అసోయేషన్ సంఘ సభ్యులు జి.శేషారత్నం, జి.కళ్యాణి, ఏవీఎన్ఎస్ కళ్యాణి, ఆనంద్,బుచ్చయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల్లో తనిఖీలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వక్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఇంగ్లీష్ పేపర్(2) పరీక్ష ఒకవైపు సిట్టింగ్ స్క్వాడ్, టీ వి ఎస్ ఎన్ శ్రీనివాస్ బృందం, ఇంకొకవైపు ఫ్లయింగ్ స్క్వాడ్ ఏ.శ్రీనివాసరావు, ఎస్.సుభాషిణిల తనిఖీల నడుమ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. సిఎస్‌డి సుధాకర్, డి.వో ఎం వి గంగాధర్ ల పర్యవేక్షణలో సాగిన ఈ పరీక్షకు 142 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ముగ్గురు గైర్హాజరు కావటంతో 139 మంది పరీక్షలు రాశారు.

దేవాలయ భూములకు పాట వేలం పాటలు

విశాలాంధ్ర-పామర్రు : దేవాదాయ ధర్మధాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉరుటూరులో సీతారామ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఉన్న 8.64 ఎకరాల చెరువులకు నిర్వహించిన వేలంలో కురుమద్దాలి నికి చెందిన వేమూరి శ్రీకాంత్ పాటలో పాల్గొని రూ.2.52 లక్షలకు మూడేళ్లకు పాట పాడారు. పామర్రులోని బొమ్మారెడ్డి పెద బుల్లయ్య సత్రంలోని దుకాణాల వేలంలో షాప్ నెం 18/3కి కొండపల్లి శ్రీలక్ష్మి రూ.23 వేలకు పాడారు. గుడివాడ డివిజన్ తనిఖీ అధికారి వి సుధాకర్ పర్యవేక్షణలో జరిగిన ఈ వేలం పాట కార్యక్రమంలో ఈవో వెంకటేశ్వరరావు , సిబ్బంది పాల్గొన్నారు.

9 నుంచి బాలమ్మ కల్యాణోత్సవాలు

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి నాట్యాచార్యుల ఇలవేల్పైన శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి 262వ వార్షిక కళ్యాణ వేడుకలు ఈనెల 9 నుంచి15వ వరక ౹త్రయాహ్నికదీక్షతో వైదిక రత్న శతాధికప్రతిష్టాచార్యులు, పూర్ణదీక్షాపరులు. రాళ్లపల్లి ఆంజనేయ శాస్త్రి(మచిలీపట్నం) పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు పేర్కొన్నారు.

మొవ్వలో 'గ్రామీణ కృషి అనుభవం'

విశాలాంధ్ర-కూచిపూడి : ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినిలు బుధవారం మొవ్వ శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయం వద్దగల వేదికపై గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ విద్యార్థినులు పి శ్వేత, అనిత, స్వాతి, సింధు, నిహారిక, ఉమాదేవిలు గ్రామ స్వరూపాన్నిరంగవల్లులతో ఆకర్షణీయంగా రూపు దిద్ది రైతులకు గ్రామంలో వ్యవసాయభూముల విస్తీర్ణము, గ్రామ పటం, సీజనల్ క్యాలెండర్, టైం లైన్, ట్రెండ్ ఎనాలసిస్ తదితర అంశాలు చిత్రాలరూపంలో రంగవల్లులు గా వేసి రైతులకు అవగాహన కల్పించారు. ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ డి సుధారాణి మాట్లాడుతూ గ్రామంలో రైతులు సాగు చేసే పంటల గురించి వాటిలో సంభవించే తెగుళ్ళ సమస్యల గురించి, ఎలుకల నివారణ తదితరులు అంశాలపై క్షుణ్ణంగా వివరించారు.ఈకార్యక్రమంలో అధికారిణి డాక్టర్.కే రేవతి, రైతులు మండవ వెంకట్రావు, మండవ కోటేశ్వర రావు, తాతినేని పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు

చెత్తపై సంపదని సృష్టించుకుందాం

విశాలాంధ్ర-బంటుమిల్లి :- గ్రామస్తులకు పనికిరాని తడి పొడి చెత్తను సేకరించి దాని ధ్వారా గ్రామ పంచాయితీలకు సంపదను సృష్టించుకుందా మంటూ బంటుమిల్లి మండల అభివృద్ధి ప్రత్యేకాధికారి, కృష్ణాజిల్లా కో ఆపరేటివ్ జిల్లా అదికారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బంటుమిల్లి ,కృత్తివెన్ను మండలంలోని ఈవో పి ఆర్ డి లకు , పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రీన్ అంబాసిడర్స్ మరియు గ్రీన్ గార్డులు లకు బంటుమిల్లి మండలం ముంజులూరు గ్రామం లో ఉన్న ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ వద్ద గ్రామ పంచాయతీలలో జరుపు వ్యర్థాలనిర్వహణపై శిక్షణ కార్యక్రమన్ని పంచాయతీ రాజ్ శాఖ అధ్వర్యంలో బుదవారం ఒక్క రోజు శిక్షణ కార్యక్రమన్ని నిర్వహిస్తు కళాజాత కళాకారులతో ప్రదర్శన నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్యథిధులుగా మండల అభివృద్ధి ప్రత్యేకాధికారి ,కృష్ణాజిల్లా కో ఆపరేటివ్ జిల్లా అదికారి చంద్రశేఖర్ రెడ్డి,బందరు డివిజనల్ పంచాయతిరాజ్ శాఖ కార్యాలయ ఏవో విశాలాక్షి అన్నపూర్ణ ,బంటుమిల్లి ,కృత్తివెన్ను మండలాల అభివృద్ధి అధికారులు శైలజా కుమారి ,వెంకటేశ్వరరావు లు పాల్గోని మాట్లడుతూ పారిశుధ్య నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ జరిపి ప్రజలకు అవగహన కల్పించాలని ఆదేశించారు .ప్రజారోగ్యం పరిసరాల పరిశుభ్రతపైనే ఆదారపడి ఉంటుందన్నారు.

పన్నులు చెల్లించండి : కమిషనర్ రమణబాబు

విశాలాంధ్ర-నందిగామ:- పన్నులు చెల్లించి అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని పురపాలక సంఘం కమిషనర్ ఈవీ రమణబాబు కోరారు బుధవారం పట్టణంలో పన్నుల చెల్లింపుల గురించి ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నులు,నీటి పన్నులు,ఖాళీ స్థలం పన్నులు,వ్యాపార లైసెన్సులు,మరియు ప్రకటన ఛార్జీలు సరైన సమయంలో పురపాలక సంఘం కార్యాలయంలో గాని ఆన్లైన్ పోర్టల్ ద్వారా గాని చెల్లింపులు జరపాలని దాని ద్వారా నందిగామ పట్టణము నందు ప్రస్తుతము 4 కోట్ల రూపాయలతో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు దోహదం చేయాలని పేర్కొన్నారు 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ఆస్థి పన్ను డిమాండ్ నోటీస్ రూపంలో 5.56 కోట్లు గా ఉన్నదని,నందిగామ పురపాలక సంఘ ఆర్థిక పరిస్థితి మెరుగుగా లేనందున నందిగామ పట్టణమును అవసరమైన మేరకు అభివృద్ధి చేయుటకు చాలా ఇబ్బందులు కలుగుచున్నవని పన్ను డిమాండ్ 5.56 కోట్లు కాగా ఇప్పటివరకు 2.70 కోట్లు మాత్రమే ఇప్పటివరకు చెల్లింపు చేయగా ఇంకనూ 2.86 కోట్లు ప్రజలు చెల్లించవలసి ఉందని,ఖాళీ స్థల పన్ను డిమాండ్ 73 లక్షలు కాగా అందులో 12 లక్షలు మాత్రమే ఇప్పటివరకు చెల్లింపు చేయగా ఇంకనూ 61 లక్షలు వసూలు కావలసియున్నదని, ఉద్యోగుల యొక్క జీత భత్యములు చెల్లించగలవారమని మరియు పట్టణము అభివృద్ధి చేయగలవారమని ప్రజాలందరినీ కోరారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈనెల 8వ తేదీన జరగబోతున్న సందర్భంగా మండలంలోని భూషణగూళ్ల గ్రామ అంగనవాడి:2 కేంద్రంలో చిన్నారుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మండల సూపర్వైజర్ జి. అరుణ కుమారి బుధవారం అన్నారు. మండలంలోని భూషణగూళ్ళ అంగనవాడి 2లో ఈసీసీడే నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ ప్రతి నెల, ప్రతి అంగనవాడి కేంద్రంలో 5వ తేదీన ఫ్రీ స్కూల్ పిల్లల సమగ్ర అభివృద్ధి మెరుగుపరచడానికి పిల్లల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తారని అన్నారు.

చెవిటికల్లులో చలివేంద్రం

విశాలాంధ్ర-కంచికచర్ల : మండలంలోని చెవిటికల్లు గ్రామంలో బుధవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ బుడ్డి విజయలక్ష్మి, గ్రామ సెక్రెటరీ నాని బాబు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామస్తుల త్రాగునీటి అవసరాలపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆశాల ఉద్యోగాలను శాశ్వతం చేయాలి

ఏఐటీయూసీ పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమెర వెంకట్రావు

విశాలాంధ్ర - దాచేపల్లి : రాష్ట్రంలో ఆశా కార్యకర్తల ఉద్యోగాలను శాశ్వతం (పర్మినెంట్) చేయాలని ఏఐటీయూసీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు వెంకట్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు దాచేపల్లి పీహెచ్‌సీ పరిధిలోని ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సభకు ఆశా కార్యకర్తల సంఘం రాష్ట్ర కార్యదర్శి లంకా శాంతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కొమెర వెంక ట్రావు మాట్లాడుతూ బకాయి అలవెన్సులను తక్షణమే చెల్లించాలని, నెలకు కనీస వేతనం రూ.26 వేల చొప్పున చెల్లించాలని, మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలని, సర్వే అలవెన్సులను కూడా ఇవ్వాలని, ఆశా కార్యకర్త చనిపోతే రూ.10 లక్షల ప్రమాదబీమా చెల్లించాలని, ఆ ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వా లని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నట్లు వాపోయారు. వీటిని పట్టించుకోకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఆలపాటికి విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం నాయకులు సత్కారం

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన టీడీపీ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను బుధ వారం గుంటూరులోని ఆయన కార్యాలయంలో ఏపీ విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం నాయకులు శాలువా, పుష్ప గుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విశ్రాంత పోలీసు అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాళహస్తి సత్యనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షుడు వెల్లంకి లక్ష్మీనారాయణ, విశ్రాంత ఎస్పీలు భూపాల్‌సింగ్, వైటి నాయుడులు మాట్లాడుతూ విధి నిర్వహణ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చిత్తశుద్ధితో పని చేస్తున్నట్లు చెప్పారు. విశ్రాంత పోలీసులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎ.రవిచంద్ర, ఉపాధ్యక్షులు ఎం.రంగ ప్రసాద్ తదితరులు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను సత్కరించిన వారిలో ఉన్నారు.

డొక్కాకు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి శుభాకాంక్షలు

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్ రాజకీయ జీవితం ప్రజలకు మరింత చేరువ కావాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మారెడ్డి, సామాజిక విశ్లేషకులు టి.ధనుంజయ రెడ్డి పేర్కొన్నారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ ఏసీ కళాశాలలో న్యాయవిద్యను అభ్యసించి ఏఎన్‌యూలో ఎల్ఎల్ఎం పూర్తి చేసి 2004లో తాడికొండ ఎమ్మెల్యేగా ఎంపికై..ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రిగా, శాసనమండలి సభ్యునిగా అవిరళ కృషి చేశారని కొనియాడారు. డొక్కా 63వ జన్మదినం సందర్భంగా బుధవారం గుంటూరులోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అనంతరం శాలువాతో ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డొక్కా మాణిక్య వరప్రసాద్ రాజకీయాల ప్రవేశానికి ముందు దక్షిణ రైల్వేలో అధికార పదవికి రాజీనామా చేసి క్రియాశీలక పాత్ర పోషించారని, రాజకీయాల్లో ఉంటూ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక విషయాలను నిరంతరం అధ్యయనం చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న అతి కొద్దిమంది నేతల్లో డొక్కా ఒకరని ప్రశంసించారు. మహాత్మ గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, గుర్రం జాషువా ఆలోచనలు..భావాలను ప్రజల్లోకి తీసుకొని రావడానికి నిరంతరం కృషి చేస్తున్నారని వారు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ విభజన, జిల్లాల మార్పులు తదితర అంశాలపై ప్రజా ప్రయోజనాల కోసం స్పష్టమైన వైఖరి వినిపించే వారని వారు తెలిపారు.

రహదారుల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర - అమరావతి : శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ రహదారుల అభివృద్ధిపై మాట్లాడుతూ రహదారులు, రోడ్ల నిర్మాణంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని, రహదారుల అభివృద్ధికి భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని కోరారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసంతో కనీసం రోడ్లను కూడా బాగు చేసుకోలేని పరిస్థితి నెలకొందని, ఆ పరిస్థితిని అధిగమిస్తూ రహదారులకు అధికంగా నిధులు కేటాయించాలని కోరారు. గ్రామాల నుంచి మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రాలకు వెళ్ళే రోడ్ల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గడిచిన 9 నెలలుగా ప్రజలు రోడ్లను అభివృద్ధి చేయాలని కోరుతున్నా నేపథ్యంలో అనేక సార్లు సంబంధిత మంత్రిని కలిసి విన్నవించామని చెప్పారు. కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఆయా నియోజకవర్గాల్లో రోడ్ల అభివృద్ధికి నిధులను మంజూరు చేస్తారని ఆశిస్తున్నామన్నారు. రాజధాని నుంచి అమరావతికి వెళ్ళే 22 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేస్తే అమరావతికి భక్తులు చేరుకోవడానికి సులువుగా ఉంటుందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పెదకూరపాడు నియోజకవర్గంలో 110 కిలోమీటర్ల మేర రహదా రులు బలహీనమైన పరిస్థితిలో ఉన్న నేపథ్యంలో నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

భద్రత సమష్టి బాధ్యత

విశాలాంధ్ర - రెంటచింతల : దేశ ఆర్థికాభివృద్ధికి, ప్రజల ఉపాధికి బాటలు వేసే పరిశ్రమలు, కర్మాగారాల్లో శ్రమిస్తూ సేవలందిస్తున్న కార్మికుల భద్రత సమష్టి బాధ్యత అని డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.పరమేశ్వరరావు అన్నారు. 54వ జాతీయ భద్రతా దినోత్సవం పురస్కరించుకుని మండల పరిధిలోని పరాశక్తి సిమెంట్ కర్మాగారంలో బుధవారం భద్రత వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వృత్తి పట్ల అంకిత భావాన్ని తెలియపరిచేందుకు భద్రతా దినోత్సవాలు దోహదపడతా యన్నారు. భద్రతకు ప్రాధాన్యతనిస్తే ఉద్యోగి పనితీరు పెరిగి కంపెనీ వృద్ధిలోకి వస్తుందన్నారు. ఉద్యో గుల పని సామర్థ్యాన్ని మెరుగు పరచడానికి, సురక్షితమైన పని వాతావరణం నిర్వహణకు ఉద్యోగ భద్రత ముఖ్యమన్నారు. ఇది పరి శ్రమ అభివృద్ధికి, లాభదాయతకు దోహదం చేస్తుందన్నారు. యాజమాన్యాలు ఫ్యాక్టరీస్ చట్టాలను, ప్రభు త్వం నిబంధనలను అనుసరిస్తూ ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ కార్మికుల భద్రతకు చర్యలు తీసుకో వడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పరాశక్తి సిమెంట్స్ కర్మాగార వర్కర్స్ హెడ్ ఎంఎస్ఎన్ రాజు, డీజీఎం గణపతిరాజు, వెంకట్రావు, మల్లికార్జున, జీఎం చంద్రశేఖర్, సేఫ్టీ మేనేజర్ జగదీష్ రెడ్డి, రాంబాబు(ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్), ఫ్యాక్టరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

12వ వేతన సవరణపై జ్యుడీషియల్ కమిటీని ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : ప్రభుత్వ ఉద్యోగులకు 2023, జులై 1వ తేదీ నుంచి ఇవ్వాల్సిన 12వ వేతన సవరణ కమిటీపై జ్యుడీషియల్ కమిటీని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గుంటూరు మెడికల్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఏపీ జీఈఎ జిల్లా కార్యాలయం నందు జిల్లా మహిళా కార్యవర్గ సభ్యులతో సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా చాంద్‌బాషా మాట్లాడుతూ మార్చి 8వ తేదీన జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలపై షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరీముల్లా షేఖాదరి, నగరశాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, నగరశాఖ ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద రత్తయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమలత, షబానా సుల్తానా, సదాలక్ష్మి, ఉష, నీలిమ, కళ్యాణ గౌరి, శేషు కుమారి, రమాదేవి, వెంకటరమణ, మల్లీశ్వరి, లీలాబాయి, మీరాబి తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పొన్నూరు: మహిళలు గౌరవప్రదంగా జీవించే హక్కు ఒకరు ఇచ్చే బిక్ష కాదు ఇది మన హక్కు ఈ హక్కును సాధించుకునే వరకు పోరాడుదాం అని భారత జాతీయ మహిళా సమాఖ్య పిలుపు నిచ్చింది. మహిళా సాధికారత దిశగా మానవత్వం కోసం చేసే పోరాటాలను వేగ వంతం చేద్దాం అని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య గుంటూరు జిల్లా కార్యవర్గ సభ్యురాలు అంగలు కుదురు దుర్గ భవాని అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా సదస్సులు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరమ్మ, దేవర కొండ తిరుపతమ్మ, ముక్తి పార్టీ కృష్ణవేణి, వెంకటేశ్వరమ్మ , విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఫాగ్సీ, గుంటూరు గైనకాలజీ సొసైటీ ఆధ్వర్యంలో 'సంపూర్ణ శక్తి' పై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుంటూరు ఫాగ్సీ అండ్ గుంటూరు గైనకాలజీ సొసైటీ వారి ఆధ్వర్యంలో గుంటూరు ఉమెన్స్ కాలేజీ విద్యార్థినీలకు 'సంపూర్ణ శక్తి' అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శనక్కాయల రాజకుమారి, డాక్టర్ ప్రతిభ, డాక్టర్ అపర్ణలు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మెన్స్ కాలేజీ విద్యార్థినీలకు సర్వైకల్ క్యాన్సర్ గురించి అవగాహన కలుగజేశారు. అలాగే సర్వేకల్ క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు-పీరియడ్స్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థినీలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపల్, లెక్చరర్స్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

వీవీఐటీ కళాశాలను సందర్శించిన కెనడా మంత్రి

విశాలాంధ్ర-పెదకాకాని : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో ద్వైపాక్షిక సంబంధాల కోసం రాష్ట్రంలో పర్యటిస్తున్న న్యూఢిల్లీలోని కెనడా హైకమిషన్ మంత్రి(వాణిజ్య వ్యవహారాలు) రయాన్ వార్డ్, హైదరాబాద్‌లోని కెనడా ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్‌తో కలసి వీవీఐటీ కళాశాలను సందర్శించారు. వీవీఐటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్‌తో కలిసి కళాశాలలోని మౌలిక వసతులు, సీమన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, గూగుల్ కోడ్ ల్యాబ్‌లను వీక్షించి అనంతరం విద్యార్థులకు కెనడాలో ఉన్న విద్యా ఉపాధి అవకాశాలపై చర్చించారు. వీవీఐటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులకు కెనడాలో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని, డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్, స్టూడెంట్ ఎక్స్చేంజ్‌తోపాటుగా ఉపాధితో కూడిన ఉన్నత విద్యను అందించేందుకు, విద్యార్థులకు భారతదేశం, కెనడాల మధ్య పరిశోధనా కార్యకలాపాలను రూపొందించేరుకు వీలుపడేలా కెనడా మంత్రితో చర్చలు సాగినట్లు తెలిపారు.

మద్యపానంపై విద్యార్థుల దృశ్య రూపకం

విశాలాంధ్ర - మంగళగిరి : మంగళగిరి గణపతి నగర్‌లోని ఇందిరానగర్ యూపీహెచ్‌సీలో ఎయిమ్స్ కాలేజీ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో బుధవారం మద్యం సేవించడం వలన కలిగే నష్టాలు, అనర్థాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు దృశ్య రూపకం ప్రదర్శించారు. మానసిక ఆరోగ్య సమ స్యలు ముందస్తు హెచ్చరిక సంకేతాలపై, చిత్రాలతో రూపొందించిన మీ ఆరోగ్యం, మీ చేతుల్లో ఉంది అనే కరపత్రాలను రోగులకు పంపిణీ చేశారు. కాలేజీ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ధనుస్సు, అసోసియేట్ ప్రొఫెసర్, సైక్రియాటిస్ట్ డాక్టర్ మూర్తి వెంకటాచలం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ మూర్తి వెంక టాచలం మాట్లాడుతూ మద్యం సేవించడం వల్ల మనిషి ఆరోగ్యం కుటుంబానికి జరిగే నష్టంపై నర్సింగ్ విద్యా ర్థుల ద్వారా దృశ్య రూపకంగా అవగాహన కల్పిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.శ్రీనివాస్, యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష, ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ నేహమ్మ, నర్సింగ్ ఫ్యాకల్టీ పద్మ పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులు వ్యాపారుల మధ్య వాగ్వివాదం

విశాలాంధ్ర- పొన్నూరు : పొన్నూరు పట్టణంలోని కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్ సముదాయంలో ఉన్న న్యూ వెల్కమ్ టీ స్టాల్ విషయంలో మున్సిపల్ అధికారులకు షాప్ యజమానుల మధ్య బుధవారం వాగ్వివాదం జరిగింది. షాపుకు లైసెన్స్ లేదు వెంటనే ఖాళీ చేయాలని అధికారులు. మున్సిపాలిటీకి డబ్బులు చెల్లించి టీ స్టాల్‌ను ప్రారంభించామని వ్యాపారులు వాదులాడుకున్నారు. టీ స్టాల్ వ్యవహారం కోర్టులో ఉందని అధికారులు కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని యజమానులు తెలిపారు.

ఆలపాటి గెలుపు విద్యావంతుల స్పష్టమైన తీర్పు

విశాలాంధ్ర - మంగళగిరి : ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం పట్టభద్రుల కలల సాకారానికి నాంది అని మంగళగిరి జనసేన సీనియర్ నాయకులు కంకణాల శంకర్రావు అన్నారు. బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ విజయం సాధించిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను ఆయన కార్యాలయంలో కంకణాల శంకర్రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కంకణాల మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న కూటమి ప్రభుత్వాన్ని చూసి పట్టభద్రులు ఓటు వేశారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజలు సంతృప్తి చెందుతున్నారని ఆయన అన్నారు.

క్రీడాస్ఫూర్తిని చాటాలి

విశాలాంధ్ర - ఈపూరు : క్రీడారంగంలో యువత ప్రతిభచూపుతూ, జీవితంలో క్రీడాస్ఫూర్తిని చాటాలని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో గల ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో బీపీఈడీ ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని కె.వెంకటేశ్వరి ఈ నెల 3, 4వ తేదీలలో ఎంఎఎం ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన అంతర్ కళాశాలల మహిళల బాల్ బ్యాడ్మింటన్ పోటీల లో పాల్గొని యూనివర్సిటీ జట్టుకు ఎంపికై తమిళనాడు రాష్ట్రంలోని అలగప్ప యూనివర్సిటీలో మార్చి 29 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరిగే అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు నాగార్జున యూనివర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు బుధవారం తెలిపారు. మనిషి శరీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు చాలా ముఖ్యమని, క్రీడలు మనిషికి శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం, ఒత్తిడి తట్టుకునేలా సహకరిస్తాయన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన తమ కళాశాల విద్యార్థినిని కె.వెంకటేశ్వరిని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, సీహెచ్ అరవింద్, ఎం.దాసు, కె.వంశీ చైతన్య తదితరులు అభినందించారు.

పాడిపరిశ్రమ అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర - బొల్లాపల్లి : పశుసంపద పెరిగి, పాడిపరిశ్రమ అభివృద్ధి చెందాలని పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ పి.రామారావు అన్నారు. మండలంలోని ఉప్పర పాలెం గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాతి లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. వినుకొండ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బెల్లంకొండ సరోజాదేవి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి నరసరావుపేట డివిజన్ పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ పి.రామా రావు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ పాడి రైతులు పశువుల పెంపకం లో పశు వైద్యాధికారులు, సిబ్బంది సలహాలు, సూచనల మేరకు పశువులకు, దూడలకు వాక్సినేషన్లు తగు మోతాదులో వేయాలన్నారు. డీఎల్‌డీపీ గుంటూరు పశువైద్యాధికారి డాక్టర్ చలపతిరావు మాట్లాడుతూ లింగ నిర్ధారణ వీర్యం ద్వారా ఉత్పత్తి గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఈపూరు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాస మూర్తి, మండల పశువైద్యాధికారులు, పశువైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

కూటమిపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ, నమ్మకం

ఆలపాటి గెలుపే నిదర్శనం

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్రంలో తమ ప్రభుత్వంపై ఆదరణ, నమ్మకాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి అనడానికి పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి సాధించిన ఓట్ల సునామీయే నిదర్శనమని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన 9నెలల్లో ఇచ్చిన హామీల అమలు, రెట్టింపు అయిన సంక్షేమం, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో లభించిన భరోసా, పోలవరం, అమరావతి మొదలు రోడ్ల మరమ్మతుల రూపంలో ఊరూరా కనిపిస్తోన్న మార్పులే ప్రజల్లో విశ్వాసం, ఇంతటి ఘన విజయానికి కారణంగా పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో

కూటమి తరపున భారీ విజయం సాధించిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, నెట్టెం రఘురాం, తదిత రులు ఉన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 82వేలకు పైగా ఓట్ల ఆధిక్యం సాధించిన నేపథ్యం లో ఆలపాటిని ప్రత్యేకంగా అభినందించారు. జీవీ ఆంజనేయులు. సరిగ్గా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజే ఏపీపీఎస్సీ పరీక్షల అర్హత వయస్సును 42ఏళ్లకు పెంచడం ద్వారా లక్షలాది మంది నిరుద్యోగులకు, వయోపరిమితి దాటి పోతున్న వారికి ప్రభుత్వం మేలు చేసిందన్నారు. గడిచిన అయిదేళ్ల వైకాపా పాలనలో నోటిఫికేషన్లు, జాబులు లేక అన్యాయానికి గురైన వారందరికీ ఈ రూపంలో న్యాయం చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వారంతా ధన్యవాదాలు తెలిపారు.

పక్కా గృహాలకు మరమ్మతులు చేయించాలి

విశాలాంధ్ర - మంగళగిరి : దశాబ్ద కాలం క్రితం ప్రభుత్వ పథకం కింద నిర్మించుకున్న పక్కా గృహాల పరిస్థితి కంటి మీద కునుకు లేకుండా చేస్తుందని గృహాల మరమ్మతులు చేయించాలని ఆంధ్రప్రదేశ్ లీగల్ సెల్ కన్వీనర్, హైకోర్టు న్యాయవాది చిలువూరు నాగరాజు బాధితులతో కలిసి ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి సూచనల మేరకు ఎమ్మెల్సీ, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ చౌదరికి వినతిపత్రాన్ని అందజేశారు. బుధవారం ఎమ్మెల్సీ ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ చౌదరిని దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామస్తులు కలిశారు. సమస్యను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చినట్లు చిలువూరు నాగరాజు మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మాదిగ సామాజిక వర్గంతో పాటు మిగిలిన సామాజికవర్గ పేద ప్రజలు ప్రభుత్వ పథకం కింద కొన్ని దశాబ్దాల క్రితం నిర్మించుకున్న శాశ్వత పక్కా గృహాలు శిథిలావస్థకు చేరాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దశాబ్దాల కిందట నిర్మించిన పక్కా శాశ్వత గృహాల మరమ్మతులను ప్రభుత్వమే ఉచితంగా చేయించి సదరు గృహాలను నివాస యోగ్యంగా మలచడం ద్వారా గృహాలలో నివసించే పేద ప్రజలకు రక్షణ కల్పించిన వారవుతారని ఆయన విజ్ఞప్తి చేశారు. తొలుత ఎమ్మెల్సీకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ స్టేట్ లీడర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నలుకుర్తి కోటేశ్వరరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కాసుకుర్తి నవీన్ మాదిగ, కుక్కమూల శేఖర్ మాదిగ, మాదిగ యువసేన నాయకులు పాల్గొన్నారు.

హిందూ ఫార్మసిలో 'జన ఔషధి'పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రధాని మోదీ ప్రారంభించిన జన ఔషధి వారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక హిందూ ఫార్మసి కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు జన ఔషధి షాపులలో బ్రాండెడ్ ఔషధాలు కంటే జనరిక్ ఔషధాలు తక్కువ ధరకు లభిస్తాయని, వాటి వాడకాన్ని ఫార్మసి నిపుణులు, డాక్టర్లు వాటి వాడకాన్ని ప్రోత్సహించాలన్నారు. ముఖ్య అతిథి ఏఐఐఎంఎస్ ఇన్‌ఛార్జ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీమంత్ కుమార్ మాట్లాడుతూ జన ఔషధి ఔషధాలు ప్రజలకు అందుబాటులోకి తేవటం వలన ఆరోగ్య సంరక్షణకు అయ్యే ఖర్చులు గణనీయంగా తగ్గినట్లు పేర్కొన్నారు. గౌరవ అతిథి ఏఐఐఎంఎస్ డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమ్యజ్యోతి మాట్లాడుతూ జన ఔషధి స్టోర్స్‌లో లభ్యమయ్యే ఔషధాలు, వైద్య పరికరాలు నాణ్యత ప్రమాణాలతో తయారు చేసినవేనని, ఫార్మసి విద్యార్థులు వాటిని తెలుసుకుని వాటి వాడకాన్ని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన ఔషధి నోడల్ ఆఫీసర్ ఎ.హరికృష్ణ, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు, ఫార్మా డి.డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, సీహెచ్.ప్రసాదరావు, డాక్టర్ ఎన్.హేమకుమారి, డాక్టర్ జీవి నాగరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొగాకు రైతుల సమస్యలపై నేడు రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: బర్లీ పొగాకు రైతులు, రైతు నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజాస్వామ్యవాదులతో రౌండ టేబుల్ సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహనరావు తెలిపారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో అన్ని పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని బర్లీ పొగాకు ధరల పతనం గురించి చర్చించి, పరిష్కారం దిశగా సూచించాలని, కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కోరారు.

తులసి సీడ్స్ ఫ్యాక్టరీలో జాతీయ భద్రతా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా తులసి సీడ్స్ ఫ్యాక్టరీ ఆవరణలో ప్రత్యేక అవగాహనా సదస్సు బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి తులసి సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్ అధ్యక్షత వహించారు. యోగీష్ భద్రతా పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బంది చేత భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. సహజంగా కర్మాగారాలలో జరిగే ప్రమాదాలు ఎలా ఉంటాయి, వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి అనే అంశంపై యోగీష్ కార్మికులకు ప్రదర్శన రూపంలో ఒక అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కోస్టల్ ప్యాకేజింగ్స్, చైతన్యా ప్యాకేజింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్, తులసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యాక్టరీలకు సంబంధించిన ప్రొడక్షన్ మేనేజర్స్, సిబ్బంది, కార్పొరేట్ హెచ్ఆర్ వడ్లమూడి రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - దాచేపల్లి: విద్యుత్ మరమ్మతు పనుల మూలంగా గురువారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. దాచేపల్లి కొట్ల బజారులో మసీదు సెంటర్, నగర పంచాయతీ కార్యాలయం, ఎస్సీబ వీధి తదితర ప్రాంతాల్లో కరెంటు సరఫరాను ఆపుతున్నారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

విశాలాంధ్ర - దుర్గి : నర్సరావుపేటలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మంగళవారం మృతి చెందాడు. అడిగొప్పల గ్రామానికి చెందిన బాలబోయిన వెంకటేశ్వరరావు బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ 6 నెలలుగా ఇంటిదగ్గర ఉంటున్నాడు. తీసుకున్న లోన్లు కట్టలేక, ఇంటికి వస్తరేమని మనస్తాపంతో తమ పొలానికి వెళ్ళి పురుగుల మందు త్రాగి పడివున్నాడు. మృతుని తమ్ముడు మణికంఠ అన్న ఇంటికి రాలేదని పొలం వెళ్ళి చూడగా అపస్మారక స్థితిలో పడి వుండగా మణికంఠ బంధువు సహాయంతో వెంకటేశ్వర్‌రావును కారంపూడిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నర్సరావు పేట తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తండ్రి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధీర్ కుమార్ తెలిపారు.

9న జిల్లా స్థాయి స్కాలర్‌షిప్, క్విజ్ పోటీలు

విశాలాంధ్ర- పెదకూరపాడు : ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులకు జిల్లా స్థాయిలో స్కాలర్‌షిప్ టెస్ట్, క్విజ్ పోటీలు 'రాంసా' అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతాయని ఆ సంస్థ కన్వీనర్, 75 త్యాళ్ళూరు హైస్కూల్ ప్లస్‌లో కెమిస్ట్రీ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న బి.వెంకట రమణ బుధవారం తెలియజేశారు. ఈ నెల 9న మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడుగురాళ్లలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిగతంగా ఓఎంఆర్ సిస్టంతో స్కాలర్‌షిప్ టెస్టు జరుగునని, దీనిలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.10 వేలు, రూ.6 వేలు, రూ.3 వేలు నగదు బహుమతులు ఇస్తారన్నారు. క్విజ్ విభాగంలో 6, 7, 8 తరగతి విద్యార్థులు ఒక టీంగా ఏర్పడి పోటీల్లో పాల్గొనవచ్చున్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.6 వేలు, రూ.4500, రూ.3 వేలు నగదు బహుమతులను ఇస్తారన్నారు. కన్సోలేషన్ ప్రైజులు, ఇతర ప్రోత్సాహ బహుమతులను ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. వివరాలకు 9963223714, 9949614674 నెంబర్‌లను సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాసరెడ్డి, కోఆర్డినేటర్ భాజీఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన మహిళా ఉద్యోగుల ఆటలపోటీలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఎన్‌జీఓ హోమ్ మైదానంలో మహిళా ఉద్యోగులకు నిర్వహించిన రెండురోజుల ఆటల పోటీలు బుధవారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన మహిళా ఆటల పోటీలకు ఎన్‌జీఓ సంఘం జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగూరు షరీఫ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఫాన్సీ డ్రెస్, నృత్యం, పాటల పాడడం అంశాలలో పోటీలు జరిగాయి. జిల్లా మహిళా ఉద్యోగ విభాగం చైర్మన్ రాధారాణి, కన్వీనర్ లక్ష్మీరమ్య జాయింట్ సెక్రటరీ శివజ్యోతి ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు. జిల్లా నాయకులు శ్యాం సుందర శ్రీనివాస్ రాజశేఖర్, వెంకట రెడ్డి, సుకుమార్, శ్రీధర్‌రెడ్డి, సిటీ శాఖ నాయకులు సయ్యద్ జానీ బాషా, తాలూకా నాయకులు సూరి, కళ్యాణ్ కుమార్, నాగేశ్వరరావు, మరీలు తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలైన వారికి మార్చి 8వ తేదీ జరిగే మహిళా దినోత్సవం రోజున ఎన్‌జీఓ కల్యాణ మండపంలో జరిగే సభలో గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

మహిళా దినోత్సవ వారోత్సవాలు

విశాలాంధ్ర-కాకుమాను : ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కాకుమాను మండలంలో అంతర్జాతీయ మహిళా మహిళా దినోత్సవ వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు వెంకాయమ్మ పాల్గొన్నారు.

రంజాన్ నెల పాకెట్ డైరీల పంపిణీ

విశాలాంధ్ర- దాచేపల్లి : పవిత్ర రంజాన్ మాసానికి సంబంధించిన పాకెట్ డైరీలను కొట్ల బజారులోని అర్మన్ జ్యూరలర్స్ అధినేత షేక్ జానీబాష బుధవారం ముస్లిం సోదరులకు పంపిణీ చేశారు. నగర పంచాయతీ పరిధిలోని అన్ని మసీదుల్లో ఉపవాసాలు ఉన్న తోటి ముస్లిం సోదరులకు కూడా పంపించారు. ఉపవాసాలకు సంబంధించిన అంశాలు అందులో ఉన్నాయి. ముస్లింలకు ఈ నెలంతా ఆ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయి.

చైన్ స్నాచర్ అరెస్ట్

- రూ.10 లక్షల బంగారం రికవరీ,
- ఒక బైజ్ సీజ్

విశాలాంధ్ర - తాడేపల్లి : తాడేపల్లి రూరల్ పరిధిలోని పలుప్రాంతాల్లో చైన్ స్నాచింగ్‌లు చేస్తూ పోలీసులకు కంటి మీద కునుకు లేకుండా చేసిన ఓ చైన్ స్నాచర్‌ను తాడేపల్లి పోలీసులు అరెస్ట్ చేసి బుధవారం కోర్టుకు హాజరుపరిచారు. ఈ సందర్భంగా నార్త్ జోన్ డీఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న పాత మంగళగిరికి చెందిన శీలం కమల్‌ను అరెస్ట్ చేశామని తెలిపారు. ఈ మధ్య కాలంలో కొలనుకొండ వద్ద గుంటూరు చానల్ కరకట్టమీద ఉన్న రహదారిలో స్కూటీపై వచ్చి ఓ మహిళ మెడలో బంగారు పు చైన్ తెంచుకు వెళ్లాడు. అప్పటి నుంచి సీఐ కల్యాణ్ ఆధ్వర్యంలో ఎస్ఐ ఖాజా వలి, క్రైమ్ సిబ్బంది సురేష్, ప్రసాద్‌లు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సదరు స్కూటీ నెంబర్ ఆధారంగా వివరాలు సేకరించారని, కనకదుర్గ వారధి వద్ద జాతీయ రహదారిపై స్కూటీపై సదరు వ్యక్తి వెళుతుండగా అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా అతని పేరు శీలం కమల్ అని, వడ్డేశ్వరం, కొలనుకొండ, గుండిమెడ, కేఎల్‌యూ రహదారిలో చైన్ స్నాచింగ్‌లు చేసినట్లు అంగీకరించడాని చెప్పారు. ఆతని వద్ద నుంచి రూ.10 లక్షల విలువ చేసే 120 గ్రాముల బంగారాన్ని, ఒక స్కూటీని స్వాధీనం చేసుకుని కమల్‌ను కోర్టుకు హాజరుపరిచినట్లు మురళీకృష్ణ తెలిపారు.

కఠోర శ్రమతోనే ఉన్నత విజయాలు సాధ్యం

భాష్యం వార్షికోత్సవ వేడుకల్లో అతిథులు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పుట్టుకతోనే ఎవరూ ప్రతిభావంతులు కారని మీరు చేసే కఠోర శ్రమతో ఉన్నత విజయాలు అందుకోవచ్చని ప్రముఖ వైద్యురాలు, కోమలి ఫెర్టిలిటీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ స్వప్న శ్రీనాథ్ అన్నారు. భాష్యం విద్యా సంస్థల ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఉడాన్ పేరుతో మూడు రోజుల పాటు గుంటూరు అర్బన్ జోన్-2 (నగరాలు, పట్టాభిపురం, ఆర్టీసీ కాలనీ, ఎస్‌విఎన్ కాలనీ, సాంబశివపేట) వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ స్వప్నశ్రీనాథ్ మాట్లాడుతూ కష్టపడకుండా ఏది ఊరికే రాదని కఠోర శ్రమతోనే లక్ష్యాలను సాధించగలమన్నారు. తల్లిదండ్రులు పిల్లల మనసెరిగి నడుచుకుంటూ వారు ఏ రంగాల్లో తమ ఆసక్తిని కనబరుస్తున్నారో గ్రహించి వారిని ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు ఏం పనిచేస్తున్నారో దానిని సంతోషంగా చేయడం ద్వారా జీవితంలో ఆనందంగా ఉండడంతో పాటు గొప్ప విజయాలు మీ సొంతమవుతాయన్నారు. మరో గౌరవ అతిథి సాంబశివపేట భాష్యం బ్రాంచి పూర్వ విద్యార్థి డాక్టర్ ప్రసన్నజ్యోతి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు వెన్నుదన్నుగా నిలిచి వారిని అన్ని విధాలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మిమ్నల్ని మీరు నమ్మి కష్టపడితే గొప్ప విజయాలను కైవసం చేసుకుంటారన్నారు. తొలుత ముఖ్య అతిథుల చేతులమీదుగా జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. విద్యార్థినీ, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతుల్ని అలరించాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతులమీదుగా జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ జోన్-2 జెడ్ఈఓ స్వప్న, భాష్యం మెడెక్స్ ప్రిన్సిపాల్ హరిబాబు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I, **KAVITI NAGESWARA RAO** (Old Name), S/o. **Gopala Rao Kaniti**, Resident of Flat No: TF-3, KMR Residency, 2nd Line, Ankamma Nagar, Guntur, Guntur District - 522004, Andhra Pradesh. I have changed my surname as **NAGESWARA RAO KANITI** (New Name) S/o. **Gopala Rao Kaniti**. Hereafter my surname is known as **NAGESWARA RAO KANITI** (New Name) S/o. **Gopala Rao Kaniti**.

CHANGE OF SURNAME

I, **KAVITI GANGA DEVI** (Old Name), W/o. **Nageswara Rao Kaniti**, Resident of Flat No:TF-3, KMR Residency, 2nd Line, Ankamma Nagar, Guntur, Guntur District - 522004, Andhra Pradesh. I have changed my surname as **GANGA DEVI KANITI** (New Name) W/o. **Nageswara Rao Kaniti**. Hereafter my surname is known as **GANGA DEVI KANITI** (New Name) W/o. **Nageswara Rao Kaniti**.

నోటీసు

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.ఏ. నెం.75/2024 ఇన్ ఇ.పి. నెం. 45/2022
ఇన్ ఓ.యస్.నెం.162/2018

బిట్వీన్:
మక్కెన సత్యనారాయణ ...పిటీషనర్/డి.హెచ్.ఆర్.
మరియు
మంతా సుబ్బమ్మ & ఇతరులు ...రెస్పాండెంట్స్/జె.డి.ఆర్స్ టు,

ఆర్-4/జె.డి.ఆర్-4: మంతా వంశీరెడ్డి, S/o.కోటిరెడ్డి, డోర్.నెం. 15-1-752, 2వ లైను, 3వ వార్డు, నెహ్రూనగర్, మాచర్ల(పోస్ట్ & మం), పల్నాడుజిల్లా.

పైనెంబరు పిటీషన్‌లో 4వ రెస్పాండెంటునకు నోటీసు జారీ చేయునిమిత్తం కోర్టువారు ది.**27-03-2025**వతేదికి వాయిదా వేసినారు. సదరు వాయిదారోజు ఉ॥గం॥**10-30**ని॥లకు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసి యున్నది. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది :**27-03-2025.**

ఆచంట శ్రీనివాసరావు, పిటీషనరు/డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది
గురజాల(పోస్ట్ & మం), పల్నాడుజిల్లా, సెల్: 9849031191

మహారాజశ్రీ జూనియర్
సివిల్ జడ్జి వారి కోర్టు : వినుకొండ
ఓ.యస్ నెం. 27/2021

Between :
1. శంకర రైస్ మిల్ Rep by its మేనేజింగ్ పార్ట్నర్ కాకుమాను తిరుపాలు
2. కాకుమాను తిరుపాలు .... వాది

And

హేమంత్ ఎంటర్‌ప్రైజెస్ Rep by its Sole prop టి.సుబ్రహ్మణ్యం ... ప్రతివాది

నోటీసు

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము తెలియజేయునది మీకు గతంలో పై దావాలో సమన్లు (నోటీస్) కోర్టు ద్వారా ఎన్నిసార్లు పంపినను మీరు తీసుకొని ఉండలేదు. కావున శ్రీ కోర్టు వారి ఆదేశానుసారం మీరు **ది.04-04-2025**న పై కోర్టు నందు **ఉదయం 10.30**కు స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరై సమాధానము తెలియపరచుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తదుపరి చర్య శ్రీ కోర్టువారు ఉత్తర్వులు జారీ చేయగలరు.

వాయిదా : **04-04-2025**

కె.భానుతేజ,
వాదుల తరపున న్యాయవాది, వినుకొండ,
వినుకొండ తేది : **05-03-2025**

మహారాజ శ్రీ గురజాల సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్)
వారి కోర్టులో
I.P. No. 7 / 2018

బిట్వీన్ :
జీనుగు లక్ష్మయ్య ...పిటీషనర్
మరియు
జవ్వాజి కోటేశ్వర రావు మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

To:
R-12: జినుగు లక్ష్మయ్య, S/o.సైదులు, R/o.డోర్ నెం:1-34, మిట్టగుడిపాడు గ్రామం, రెంటచింతల మండలం, పల్నాడు జిల్లా.
R-24: నాలి నాగేశ్వర రావు, S/o. కోటయ్య,R/o. డోర్.నెం.2-89, అడిగోప్పుల గ్రామం, దుర్గి మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబర్ ఐ.పి లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పిటిషన్ దాఖలుచేసి మీ ఇరువురుకి నోటిస్ లు ఎన్నిసార్లు పంపినను మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారు మీ ఇరువురి నోటీస్ నిమిత్తమై **ది.06-03-2025** వాయిదావేసినారు. కావున ఆరోజు ఉ॥గం॥ **10.30**ని॥లకు స్వయంగా కానీ, లాయర్ ద్వారా కానీ హాజరై తమకు గల ఆక్షేపణలను తెలియచేయగలరు, లేని యెడల మీ పరోక్షమందున తీర్మానించబడును.

వాయిదా తేదీ : **06-03-2025**

బి. యన్. వి. హనుమంత రావు,
పిటీషనర్ తరపు న్యాయవాది, గురజాల.

CHANGE OF NAME

I, **PAVANCHITANYA CHIVUKULA** (Old Name), S/o. **Chivukula Narasimham**, Resident of Door No.18-145/3, Lakshmi Narasimha Puram, S R R Puram, Nallapadu, Guntur, Guntur District - 522005, Andhra Pradesh. I have changed my name as **CHIVUKULA PAVAN CHAITANYA** (New Name) S/o. **Chivukula Narasimham**. Hereafter my name is known as **CHIVUKULA PAVAN CHAITANYA** (New Name) S/o. **Chivukula Narasimham**.

CHANGE OF NAME

I, **SYED SHAKILA** (Old Name), W/o. **Syed Mahaboob**, Resident of Door No. 26-17-197, Behind Rehmath Clinic, Kankaragunta Gate, Guntur, Guntur District - 522004, Andhra Pradesh. I have changed my name as **SYED SHAKILA PARVEEN** (New Name) W/o. **Syed Mahaboob**. Hereafter my name is known as **SYED SHAKILA PARVEEN** (New Name) W/o. **Syed Mahaboob**.

విశాలాంధ్ర

సకాలంలో పన్నులు చెల్లించండి

- లేకుంటే సంస్థ సీజ్... ట్యాప్ కనెక్షన్ కట్...
- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థకు సకాలంలో పన్నులు చెల్లించని కమర్షియల్ సంస్థలను సీజ్ చేయడం, నివాసాలకు ట్యాప్ కనెక్షన్‌లు తొలగిస్తామని, అప్పటికీ చెల్లించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు మిర్చి యార్డ్, నల్లపాడు రోడ్, శ్యామల నగర్, స్తంభాల గరువు, హనమయ్య నగర్, నల్లచెరువు, ఎల్‌ఆర్ గాంధీ నగర్, స్వర్ణాంధ్ర నగర్ తదితర ప్రాంతాల్లో కమర్షియల్ సంస్థ సీజ్, ఇతర నివాసాలకు మున్సిపల్ ట్యాప్ కనెక్షన్‌ని రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ సిబ్బంది బుధవారం తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరాభివృద్ధికి, ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు పన్నుల వసూళ్లు కీలకమని, నగరంలోని పన్నుదార్లు సకాలంలో పన్ను చెల్లించి జీఎంసీకి సహకరించాలన్నారు. పన్ను చెల్లించకుండా నిర్లక్ష్యంగా ఉండే వారికి జీఎంసీ నుంచి అందించే మున్సిపల్ ట్యాప్ కనెక్షన్, డ్రైనేజి కనెక్షన్ తొలగించడంతో పాటు విద్యుత్ కనెక్షన్ తొలగింపు కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యుద్ధప్రాధిపదికన కాలువలు నిర్మించాలి

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: ఏడు నెలల క్రితం కాలువలు పగలకొట్టారు. దీంతో ప్రజలు ఇళ్ళ ముందు పేరుకుపోయిన మురుగుతో దుర్గంధాన్ని భరించలేక పోతున్నారు. మరోవైపు దోమల కాటుతో విష జ్వరాలతో అల్లాడుతున్నారు. అయినా ఒక్క అధికారి కూడా ఇటువైపు కన్నెత్తి చూడలేదు, కమీషనర్ ప్రజలకు ఇంకెన్నాళ్ళీ నరకం అంటూ జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో లేకపోయినా ఇంకా వైసీపీ నేతల మాట విని ఇష్టానురీతిగా కాలువలు పగలగొట్టిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అయన కమీషనర్ పులి శ్రీనివాసులుని కోరారు. బుధవారం స్థానిక శ్రీనివాసరావుతోటలో జనసేన శ్రేణులతో కలిసి అయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఏడు నెలలుగా తాము పడుతున్న బాధలను ఏకరువు పెట్టారు. భరించలేని దుర్వాసనతో, విపరీతమైన దోమలతో నరకయాతన పడుతున్నా ఒక్కరూ తమని పట్టించుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో అల్లాడుతున్నామన్నారు. దుర్వాసన పోవటానికి ఐదు నిముషాలకోసారి సాని టైజర్ జల్లుకుంటున్నామన్నారు. ఇళ్ళలోకి రాకపోకలు సాగించటం పెద్ద ప్రయాసగా మారిందన్నారు. ఇక వ్యాపారాలు సైతం సరిగ్గా సాగటం లేదని, రావటానికి దారి లేకపోవడంతో పాటూ విపరీతమైన దుర్గందం వల్ల షాప్ కి ఎవరూ రావటం లేదని బాధని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యుద్ధప్రాధిపదికన కాలువలు నిర్మించాలని నగరపాలక సంస్థ అధికారులను ఆళ్ళ హరి కోరారు. ఈ కార్యక్రమంలో రెల్లి రాష్ట్ర నేత సోమి ఉదయ్ కుమార్, నగర కార్యదర్శి మెహబూబ్ బాషా, స్టూడియో బాలాజీ , నండూరి స్వామి, వడ్డె సుబ్బారావు, తోట సుబ్బారావు స్థానికులు ధనలక్ష్మి, రమ పువ్వాడ హరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశలు, ఆకాంక్షలపై నీళ్లు చల్లిన బడ్జెట్

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ ప్రజల ఆశలు ఆకాంక్షలపై నీళ్ళు చల్లిందని, అనేక ముఖ్యమైన పథకాలు, కార్యక్రమాలన్నీ విధిలింపులు, విస్మరణకు గురయ్యాయని మేధావుల ఫోరం కన్వీనర్ పీఎస్ మూర్తి ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'రాష్ట్ర బడ్జెట్-ఆదాయ వ్యయాల అంచనాలు' అన్న అంశంపై బుధవారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా పీఎస్ మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఈ 3.22 లక్షల కోట్ల బడ్జెట్ బాహుబలి బడ్జెట్‌గా నిలిచిపోతుందన్నారు. అయితే ఆకాశమే హద్దుగా ప్రచారం చేసిన సూపర్ సిక్స్, పోలవరం, అమరావతి సహా ముఖ్యమైన పథకాలు, కార్యక్రమాలన్నీ విధిలింపులు, విస్మరణకు లోనయ్యాయని చెప్పక తప్పదన్నారు. విశ్లేషకులు అవధానుల హరి మాట్లాడుతూ ఎక్సైజ్ ఆదాయం 6వేల కోట్లు పెంచుతామన్నారని, సేల్స్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, ఎంవీ టాక్స్‌లు భారీగా పెరగనున్నాయనే విషయం ఈ బడ్జెట్‌ని బట్టి అర్ధమవుతుందన్నారు. ఈ చర్చలో విశాలాంధ్ర మాజీ జనరల్ మేనేజర్ గూడవల్లి నాగేశ్వరరావు, విశ్లేషకులు చంద్రయ్యలు పాల్గొన్నారు.

కంటి చూపును మెరుగుపరచుకోండి

సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : మానవుని శరీరంలోని అన్ని అవయవాల్లో నేత్రాలు ముఖ్యమైనవని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి అన్నారు. ప్రతిఒక్కరూ కంటి చూపును మెరుగుపరచుకోవాలని కోరారు. స్థానిక పాతగుంటూరు సత్తుపల్లి డొంక యానాది కాలనీ మొదటి లైన్‌లో సీపీఐ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సాకారంతో శుక్లాల ఆపరేషన్ క్యాంప్ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన కోట మాల్యాద్రి ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గుంటూరు నగరంలోని పాత గుంటూరు, అశోక్ నగర్, శారద కాలనీ, ఏటీ అగ్రహారం, శివ నాగరాజ్ కాలనీ, స్వర్ణభారాత్ నగర్, చంద్ర రాజేశ్వరరావు నగర్ తదితర ప్రాంతాలలో సీపీఐ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించామన్నారు. సుమారు 5150 మందికి ఆపరేషన్లు చేయించినట్లు తెలిపారు. గుంటూరు నగరంలో ఉన్న పేదలు, మధ్యతరగతి ప్రజలు సీపీఐ నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరంను ఉపయోగించుకుని కంటి చూపును మెరుగుపరచుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యాన్ని వ్యాపారంగా చూస్తున్న ఈ పరిస్థితుల్లో సీపీఐ బాధ్యతగా ఈ ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తుందని వెల్లడించారు. ఈ వైద్య శిబిరంలో శుక్లముల ఆపరేషన్‌లకు అర్హులైన వారిని హాస్పిటల్‌కు తీసుకెళ్లి ఆపరేషన్లు అయిన అనంతరం వారిని తీసుకొచ్చి తీసుకువెళ్ళిన ప్రదేశంలోనే వదిలిపెడతారని తెలిపారు. సీపీఐ కేవలం ధర్నాలు, ఊరేగింపులకే పరిమితం కాకుండా శంకర్ కంటి ఆసుపత్రి సహకారంతో కంటి ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, పిచ్చయ్య, శివయ్య, అంకయ్య, బంగారమ్మ, సుబ్బా రావు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టు ఆలస్యం.. రైతులకు రూ.లక్ష కోట్ల నష్టం

విశాలాంధ్ర - వినుకొండ : సాగునీటి ప్రాజెక్టులపై చర్చ సందర్భంగా మాట్లాడిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు జగన్ నిర్లక్ష్యం, ఆ కారణంగా జరిగిన ఆలస్యంతో రైతులకు రూ.లక్ష కోట్ల నష్టం జరిగిందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. తెలుగుదేశం గత ప్రభుత్వంలో 73%పూర్తయిన ప్రాజెక్టుపై జగన్ కాలయాపనతో నిర్మాణఖర్చు కూడా భారీగా పెరిగిందని, విద్యుదుత్పత్తి అవకాశాలూ కోల్పో యామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ నష్టాలు సరి చేసేలా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్న జీవీ తలపెట్టి న ప్రతి ప్రాజెక్టు పూర్తి చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పంగా పెట్టుకు న్నారని తెలిపారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టు లపై చర్చ సందర్భంగా బుధవారం ఈ మేరకు మాట్లాడారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రాజెక్టులపై రూ. 68వేల కోట్లు ఖర్చు చేస్తే జగన్ హయాంలో అది రూ. 35వేల కోట్లుగానే ఉందని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం గత ప్రభుత్వంలో మొత్తం బడ్జెట్ రూ. 7లక్షల కోట్లు ఉంటే అందులో 10.3%ప్రాజె క్టుల మీదనే ఖర్చు పెడితే వైకాపా హయాంలో అది 2శాతం మించలేదన్నారు. ఇచ్చిన రూ.35వేల కోట్ల లో రూ.10 కోట్లు జీతాలకే పోతే ఇక ప్రాజెక్టు గతేం కావాలని ప్రశ్నించారు. నిజానికి 2019లో తెలుగుదేశం ప్రభుత్వమే మళ్లీ వచ్చి ఉంటే 2020 కల్లా పోలవరం పూర్తయి ఉండేదని ఒక్కఛాన్స్ పేరుతో వచ్చి ఓటేసిన పాపానికి ప్రజలకు జగన్ తీరని అన్యాయం చేశాడన్నారు. చంద్రబాబు రూ. 1600 కోట్లతో పట్టిసీమ చేపట్టి రూ.40వేల కోట్లు దిగుబడులు సాధిస్తే... జగన్ ప్రాజెక్టుల కనీస నిర్వహణ పట్టించుకోలేదని తూర్పారాబట్టారు. 2014-19 మధ్య చంద్రబాబు 60 పైగా ప్రాజె క్టులు చేపట్టి 23ప్రాజెక్టులు పూర్తి చేసి 32లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించారని, లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు తెచ్చారన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకే రూ.13వేల కోట్లు ఖర్చు చేశారని, అదే సీమ బిడ్డని అని చెప్పుకునే జగన్ మాత్రం కేవలం రూ.3వేల కోట్లే ఖర్చు చేశారని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయకుండా సీమద్రోహిగా మిగిలారని రైతులే అనుకుంటున్నారన్నారు. చంద్రబాబు ఉత్తరాంధ్ర నీటి ప్రాజెక్టులకు రూ.2వేల కోట్లు ఖర్చు పెడితే జగన్ ప్రభుత్వంలో అది రూ. 500 కోట్లు కూడా దాటలేదన్నారు. జగన్ నిర్లక్ష్యం కారణంగా పులి చింతల గేటు కొట్టుకు పోయిందని, అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. 2022లో, 2023లో గుండ్లకమ్మ 2 గేట్లు కొట్టుకుపోయాయని గుర్తు చేశారు. వెలి గొండ ప్రాజెక్టును పూర్తి కాకుండానే ప్రారంభించిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు.

మెరుగైన పారిశుద్ధ్య పర్యవేక్షణ అవసరం

- నగర కమిషనర్ శ్రీనివాసులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలో మెరుగైన పారిశుధ్యం కోసం శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు సకాలంలో విధులకు హాజరై పారిశుధ్య పనులను పిన్ పాయింట్‌గా పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. స్థానిక పాల ఆసుపత్రి దగ్గర మస్టర్ పాయింట్, నెహ్రు నగర్, మోతీలాల్ నగర్, ఇన్నర్ రింగ్ రోడ్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను బుధవారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే నగరంలో పర్యవేక్షణ సౌలభ్యం కోసం శానిటరీ డివిజన్ల పెంపు చేసి, పారిశుధ్య పనులకు అవసరమైన సామాగ్రిని అందించామన్నారు. కార్మికులను డివిజన్ల వారీగా రేషనలైజేషన్ చేశామని, అయినప్పటికీ క్షేత్ర స్థాయిలో పారిశుధ్య పనుల్లో మెరుగుదల లేక ప్రజల నుంచి పలు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు ఉదయం మస్టర్‌కి సకాలంలో హాజరవ్వడం, పారిశుధ్య పనులు పక్కాగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కార్మికులు తప్పనిసరిగా ఉదయం మెయిన్ రోడ్ల స్వీపింగ్ పూర్తి అయ్యాక, ఇంటింటి చెత్త సేకరణ చేయాలన్నారు. మధ్యాహ్నం గ్యాంగ్ వర్క్ ద్వారా సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రైన్లు, పరిసరాలు పరిశుభ్రం చేయాలన్నారు. అలాగే డివిజన్ల వారీగా ప్రజారోగ్య కార్మికులు తప్పనిసరిగా పారిశుధ్య విధుల్లోనే ఉండాలని, డెప్యుటేషన్‌లకు అనుమతి లేదన్నారు. అనంతరం నెహ్రునగర్, మోతీలాల్ నగర్‌లలో పర్యటించి పలు ప్రాంతాల్లో పారిశుద్యంపై స్థానికుల నుంచి అందిన ఫిర్యాదులను నేరుగా పరిశీలించి, ప్రజారోగ్య అధికారులు మరింత భాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. పర్యటనలో కార్పొరేటర్ అయిశెట్టి కనకదుర్గ, సీఎంహెచ్‌ఓ డాక్టర్ అమృతం, డీఈఈ కళ్యాణరావు, ఏసీపీ రెహ్మాన్, ఆర్‌ఓ రవికిరణ్ రెడ్డి, ఎస్‌ఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

క్రీడా దుస్తుల అందజేత

విశాలాంధ్ర - యడ్లపాడు : మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని క్రీడాకారులకు యడ్లపాడుకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎం.ఆంజనేయులు రూ.10 వేల విలువచేసే క్రీడా దుస్తులను బుధవారం బహుకరించారు. కార్యక్రమానికి పాఠశాల హెచ్‌ఎం విజయభారతి, ఎస్‌ఎంసీ చైర్మన్ రిహానా, పల్నాడు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ సెక్రటరీ ఖాదర్ మస్తాన్, పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు పాల్ సుధాకర్, కేవీ నాగరాజు, షేక్ ఇస్మాయిల్, ఏఎంజీ రాజు, శ్రీకాంత్, మధు, అమీర్, యడ్లపాడు అషితున్ పాల్గొన్నారు. క్రీడలలో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆంజనేయులు కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు, చిలకలూరిపేట జోనల్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం వారు ఆంజనేయులును సన్మానించారు.

జేసీబీ యజమానిపై కేసు నమోదు

విశాలాంధ్ర - దుర్గి: మండల పరిధిలోని ధర్మవరం చెరువులో అక్రమంగా జెసీబీ యజమాని మట్టిని తరలిస్తున్నాడని తహశీల్దార్ ఫణీంద్ర కుమార్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమే రకు జెసీబీని స్టేషన్‌కు తరలించి యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సుధీర్‌కుమార్ తెలిపారు.

శారదా విద్యార్థినులకు విదేశీ స్కాలర్‌షిప్

మిరియాల ఆదిత్య పాతూరి కీర్తికా చెరుకూరి కౌశిక్

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : శారదా విద్యా సంస్థలలో" సీనియర్ ఇంటర్మీడియట్లో ఐఐటి-జెఈఈ, నీట్ కోచింగ్ చేస్తూనే, కళాశాల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శాట్ ప్రోగ్రామ్తో ఈ ముగ్గురు విద్యార్థులు అగ్రశ్రేణి అమెరికన్ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందడమే కాకుండా ప్రతిష్టాత్మక స్కాలర్షిప్లు కూడా పొందారు. ఆదిత్య ఎంఎస్ఓఈ, యూఎస్ఏ లో ప్రవేశం పొందుతూ %వి%2.4 కోట్ల స్కాలర్షిప్ కు సాధించారు. కీర్తికా ప్రముఖ కెల్లీ స్కూల్ ఆఫ్ బిజినెస్ , యు ఎస్ ఏ లో ప్రవేశం పొందుతూ %వి% 10000 వార్షిక స్కాలర్షిప్ పొందారు. కౌశిక్ ఎంఎస్ఓఈ, యూఎస్ఏ లో ప్రవేశం పొందుతూ 1.2 కోట్ల స్కాలర్షిప్ సాధించారు. ఇలా తమ విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యను ప్రమాణికంగా తీసుకుని తాము ఏర్పాటు చేసిన శాట్ ప్రోగ్రామ్ ద్వారా అగ్రశ్రేణి అమెరికన్ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందడమే కాకుండా కోట్ల రూ?లలో ప్రతిష్టాత్మక స్కాలర్షిప్లు కూడా పొందడం తమకు ఎంతో ఆనందంగా, గర్వకారణంగా ఉందని శారద విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వై రమేష్ బాబు తెలిపారు. తమ కళాశాలలో ఐఐటి-జెఈఈ, నీట్ కోచింగ్లతో పాటు, అగ్రశ్రేణి అమెరికన్ విశ్వవిద్యాలయాల్లో తక్కువ ఖర్చుతో ప్రవేశం ఎలా పొందాలి, తల్లిదండ్రులకు ఇబ్బంది లేకుండా కేవలం ఇంటర్మీడియట్ విద్యతోనే స్కాలర్షిప్తో ఎలా సీటు సంపాదించాలి అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఇన్విక్టా కన్సల్టెన్సీ భాగస్వాములుగా చేసుకుని ఒక ప్రత్యేకమైన శాట్ ప్రోగ్రామ్ని, తమ విద్యారులకు అందించామని అది వారికి ఎంతో ఉపయోగపడుతూ వారి బంగారు భవిష్యత్తుకు ఇటు ఇంటర్మీడియట్ దశలోనే పునాది వేయడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందని, అంతేగాక ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా తమకు సహకరిస్తున్నారని మేనేజింగ్ డైరెక్టర్ వై. శారదాదేవి తెలిపారు. విద్యార్థుల విషయంలో తమ యాజమాన్యం తీసుకునే ఏ నిర్ణయమైనా తమ స్వంత పిల్లలుగా భావించి తీసుకుంటారని కళాశాల అడ్వైజర్ ఈ.యస్.ఆర్.కె.ప్రసాద్ మరియు కళాశాల జి.యమ్.జి.వి రావు తెలిపారు.

8న ఫార్మాస్యూటికల్ సైన్సెస్

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరు లోని వి వి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల వారు అసోసియేషన్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెషనల్ వారి అనుసంధానంతో ఈ నెల 6 వ తేదీన అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సు గ్లోబల్ సినారియో అండ్ ఫ్యూచర్ ప్రాస్పెక్ట్స్ అఫ్ డ్రగ్ డిజైన్ ఇన్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అనే అంశంపై నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. లక్ష్మణరావు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ రాజీవ్ దహియా, ప్రెసిడెంట్, ఏపీపీ, గౌరవ అతిథిగా డాక్టర్ సి వి సురేష్, వైస్ ప్రెసిడెంట్ ఏపీపీ మరియు రిసోర్స్ పర్సన్ గా ప్రొఫెసర్ కే ఎన్ వి రావు ప్రిన్సిపాల్ నలంద ఫార్మసీ కళాశాల వ్యవహరించునున్నారు. ఈ సదస్సుకు వివిధ కళాశాలల నుండి అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు మరియు పారిశ్రామికవేత్తలు దాదాపు 450 మంది డెలిగేట్స్ పాల్గొనున్నారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు విభాగాధిపతులు డాక్టర్ ఎస్ కే అమీనాభి, డాక్టర్ పి రవిష, డాక్టర్ టి ప్రశాంతి, డాక్టర్ టి బాలకృష్ణ, మరియు బి సత్య శ్రీ పాల్గొన్నారు. ఈ సదస్సు కోఆర్డినేటర్ గా డాక్టర్ పి రవిష వ్యవహరిస్తున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

విశాలాంధ్ర-ఉయ్యూరు : చేపట్టిన వృత్తి ఎలాంటిదైనా మహిళలు అని రంగాల్లో రాణిస్తున్నారని స్థానిక ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు సుధారాణి అన్నారు. జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సన్నాహక సమావేశం బుధవారం స్థానికంగా రోటరీ రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా స్థానిక మధుమేహ వ్యాధి వైద్య నిపుణురాలు డాక్టర్ శాంతి తో పాటు పలువురు మహిళా వైద్యులను క్లబ్ ఘనంగా సత్కరించింది. క్లబ్ కార్యదర్శి రాణి స్థానిక మహిళా వైద్యులు డాక్టర్ కస్తూరి డాక్టర్ అరుణ తదితరులు పాల్గొన్నారు .

ఏపీలో నిడ్జమ్ పోటీలకు కసరత్తు

శాప్ ఛైర్మన్, ఎండీలతో ఏఎఫ్ఐ ప్రతినిధుల భేటీ

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ, అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పరస్పర సహకారంతో రాష్ట్రంలో అథ్లెటిక్స్ క్రీడల అభివృద్ధికి ప్రత్యేక కసరత్తు చేస్తున్నట్లు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు శాప్ ఛైర్మన్ రవినాయుడు, శాప్ ఎండీ పీఎస్.గిరీషాలతో బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్(నిడ్జమ్) నిర్వహించాలనే దిశగా వారు చర్చించారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారన్నారు. జాతీయ, అంతర్జాతీయ పోటీలను సైతం నిర్వహించుకునే దిశగా రాష్ట్రంలో అత్యుత్తమ క్రీడాసౌకర్యాలను కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఏపీలో క్రీడల అభివృద్ధికి సంబంధించి రాష్ట్రప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీలో అథ్లెటిక్స్ అభివృద్ధి చేయాలని చేసిన విజ్ఞప్తిపై ఏఎఫ్ఐ సుముఖత వ్యక్తం చేయడం సంతోషదాయకమన్నారు. నిడ్జమ్ నిర్వహణకు అనుగుణంగా క్రీడాసౌకర్యాలు, వసతులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అనంతరం ఏఎఫ్ఐ ప్రతినిధులు బదులిస్తూ క్రీడలకు, క్రీడాకారులకు పెద్దపీట వేస్తున్న ఏపీలో ఈ ఏడాది నిడ్జమ్ పోటీలను నిర్వహించేందుకు ఏఎఫ్ఐ సిద్ధంగా ఉందని, నిడ్జమ్ పోటీల నిర్వహణతో రాష్ట్రవ్యాప్తంగా అథ్లెటిక్స్లో మరింతమంది క్రీడాకారులు రాణించేందుకు దోహదపడుతుందన్నారు. నిడ్జమ్ పోటీల నిర్వహణలో దేశవ్యాప్తంగా 625 జిల్లాల నుంచి 7వేల మంది క్రీడాకారులు పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో శాప్ ఏఓ ఆర్.వెంకటరమణ నాయక్, ఏఎఫ్ఐ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అంజీవ్‌బాబి జార్జి, సౌత్ ఏషియన్ అథ్లెటిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రవీంద్ర చౌదరి, ఏఎఫ్ఐ ట్రెజరర్ స్టాండీ జోన్స్ తదితరులు పాల్గొన్నారు.

దండమూడి ఇండోర్ స్టేడియం పరిశీలన..

ఈనెల 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ విజయవాడ బందర్ రోడ్డులోని డా.దండమూడి రాజగోపాల్ ఇండోర్ స్టేడియంలో ఏపీ అసెంబ్లీ స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు మూడు రోజులపాటు సమావేశాలు ముగిసిన అనంతరం ఆటవిడుపు కల్పించనున్నారు. సందర్భంగా పోటీలు నిర్వహించనున్న దండమూడి ఇండోర్ స్టేడియాన్ని శాప్ ఛైర్మన్ రవినాయుడు, శాప్ ఎండీ పీఎస్.గిరీషా, శాప్ ఏఓ ఆర్.వెంకటరమణ నాయక్‌లు బుధవారం పరిశీలించారు. పురుషులు, మహిళలు పోటీల్లో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేయాలని స్టేడియం నిర్వాహకులకు, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. స్టేడియంలో కల్పించాల్సిన సౌకర్యాలు, వసతులు, గ్యాలరీ, లైటింగ్, స్పోర్ట్స్ కోర్టుల ఏర్పాట్లపై చర్చించారు. క్రీడాపోటీలకు సంబంధించి శాప్ ఆధ్వర్యంలో పక్కాగా ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ జాయింట్ డైరెక్టర్ అమృత్, స్టేడియం సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

రోటరీ కమ్యూనిటీని సందర్శించిన అంతర్జాతీయ బృందం

విశాలాంధ్ర-ఉయ్యూరు : స్థానిక రోటరీ కంటి వైద్యశాలను రోటరీ వృద్ధాశ్రమాన్ని బుధవారం రోటరీ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు, అమెరికా దేశస్తులు మార్క్ మెలోని మరియు గే మెలోని దంపతులు వారితోపాటు %ణతీ% భరత్ పాండ్యా ఇంటర్నేషనల్ డైరెక్టర్, శ్యామ్ మొవ్వ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ సందర్శించారు. రోటరీ మాజీ మాజీ అసిస్టెంట్ గవర్నర్ ఎస్ సంపత్ కుమార్ రోటరీ కంటి ఆసుపత్రి, డెంటల్ మరియు వృద్ధాశ్రమన వివరాలను అతిథులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిడిజి శ్యామ్ మొవ్వ, మాజీ అసిస్టెంట్ గవర్నర్ సయ్యద్ అనిస్, పిన్నమనేని చంద్రమోహన్, పులి శ్రీనివాసరావు, ఎంబీబీ ప్రసాద్ రెడ్డి, అమీర్ మీర్జా, రోటరీ మేనేజర్ కోటిరెడ్డి పాల్గొన్నారు.

లార్జ్ క్యాప్ ఎన్ఎఫ్ఓను ఆవిష్కరించిన శామ్‌కో మ్యుచువల్ ఫండ్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : లార్జ్-క్యాప్ స్టాక్స్‌లో ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్ 'శామ్‌కో లార్జ్ క్యాప్ ఫండ్'కి సంబంధించిన న్యూ ఫండ్ ఆఫర్‌ను (ఎన్ఎఫ్ఓ) శామ్‌కో అసెట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆవిష్కరించిందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మార్చ్ 5 నుంచి మార్చ్ 19 వరకు ఈ ఎన్ఎఫ్ఓ సబ్‌స్క్రిప్షన్ల కోసం అందుబాటులో ఉంటుందన్నారు. 100 లార్జ్ క్యాప్ కంపెనీలతో వైవిధ్యమైన పోర్ట్‌ఫోలియోను నిర్మించడం ద్వారా దీర్ఘకాలికంగా పెట్టుబడుల వృద్ధి ప్రయోజనాలను అందించాలనేది ఈ ఫండ్ లక్ష్యమన్నారు. ఈ అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా శామ్‌కో లార్జ్ క్యాప్ ఫండ్‌ను ఆవిష్కరించేందుకు ఇదే సరైన తరుణమన్నారు. క్షీణత రిస్కులను అధిగమిస్తూ, వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా దీనితో ఇన్వెస్టర్లు ప్రయోజనం పొందగలరని శామ్‌కో అసెట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ విరాజ్ గాంధీ తెలిపారు. రిస్కుకు తగ్గ రాబడులను అందించేలా పోర్ట్‌ఫోలియో మెరుగ్గా ఉండేందుకు క్రమశిక్షణతో కూడుకున్న ఈ విధానం తోడ్పడుతుందని శామ్‌కో అసెట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సీఐఓ ఉమేశ్‌కుమార్ మెహతా తెలిపారు. ఏకమొత్తంగా అయితే కనీసం రూ. 5,000 నుంచి, అదే సిప్‌లైతే కనీసం 12 ఇన్‌స్టాల్‌మెంట్లకు కట్టుబడి ఉండేలా రూ. 500 నుంచి ఇందులో ఇన్వెస్ట్ చేయొచ్చన్నారు. శామ్‌కో లార్జ్ క్యాప్ ఫండ్ ఎన్ఎఫ్ఓ గురించి మరింత సమాచారం కోసం https://www.samcomf.com/mutual-funds/samco-large-cap-fund-direct-growth/lcdgg ను సందర్శించాలన్నారు.

సిఎల్‌బి సైన్స్ టాలెంట్ పరీక్షల్లో త్రివేణి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - గుడివాడ : ఇటీవల హైదరబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి 15వ సిఎల్‌బి సైన్స్ టాలెంట్ పరీకక్షలలో త్రివేణి ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు ర్యాంక్‌లు సాధించి సత్తా చాటినట్లు త్రివేణి స్కూల్ ప్రిన్సిపల్, డైరెక్టర్ నిమ్మగడ్డ శివశంకర్ అన్నారు. బుధవారం స్థానిక పాటిమిద త్రివేణి స్కూల్‌లో రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షలలో స్కూల్స్ తరుపున పాల్గన్న విద్యార్థు రాంక్‌లు సాధించిన సందర్బంగా విద్యార్థులను అభినందించే సభను నిర్వహించారు. ఈ సందర్బంగా శివశంకర్ మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన కె.అస్మికకు స్టెట్ 3వ ర్యాంక్, ఎస్. సిరివధనకు స్టేట్ 9వ ర్యాంక్, జె.మనీష్‌శ్రీనివాస్ 9వ ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులకు ప్రొఫెసర్ కొదండరామ్ చేతుల మీదుగా అందించడం జరిగిందన్నారు. తమ పాఠశాలకు రాష్ట్రస్థాయిలో 3ర్యాంక్‌లు సాధించినట్లు తెలిపారు.

గుడ్లవల్లేరులో లయన్స్ గవర్నర్ ప్రత్యేక పర్యటన

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరు లయన్స్ సేవా భవనం నందు మంగళవారం లయన్స్ క్లబ్ గవర్నర్ ప్రత్యేక పర్యటన జరిగినదని గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 12 మంది గుడ్లవల్లేరు ఐటిఐ విద్యార్థులకు ఒక్కొక్కరికి 4000 చొప్పున 48000 రూ. స్కాలర్ షిప్ లను పోలవరపు జగదీశ్వరరావు తండ్రి వెంకటరత్నం జ్ఞాపకార్థం ఇవ్వడం జరిగిందని ఆవిడ తెలియజేశారు. అలాగే 2 రెండు కుట్టు మిషన్ లను నెహ్రూ పశువుల సంత మరియు గ్రామాభివృద్ధి సంఘం వారు పేద మహిళలకు అందించడం జరిగింది. లయన్ డా. యర్రం రెడ్డి గాంధీ ఇద్దరు చిరువ్యాపారులకు గొడుగులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో గుడ్లవల్లేరు లయన్స్ సభ్యులు, లయన్స్ పెద్దలు, ఇతర క్లబ్ ల సభ్యులు పాల్గొన్నారు.

రక్తదానంపై అపోహలు పోగొట్టాలి

రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ రామారావు

విశాలాంధ్ర-విజయవాడ: రక్తదానంలో ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ రామారావు సూచించారు. ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సమావేశం బుధవారం విజయవాడలో డాక్టర్ సమరం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు అవసరమైన రక్తదానాన్ని అందించే విషయంలో ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించడానికి రెడ్ క్రాస్ సొసైటీ కృషి చేయాలని ఆయన కోరారు. యువతరానికి కావాల్సిన హెల్త్ అవేర్నెస్ కార్యక్రమాలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. రాజధాని నగరంలో రెడ్ క్రాస్ సొసైటీ సేవలను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అత్యవసర సమయంలో మేము ఉన్నామంటూ రెడ్ క్రాస్ ముందుండి ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. డాక్టర్ సమరం మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఇప్పటికే వినూత్నమైన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తుందని వివరించారు. వరదల్లోనూ, కరోనా సమయంలోను అందించిన సేవలు మరువలేనివని ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవలను అందించటానికి ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తాందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు రామచంద్రరాజు డాక్టర్ వెలగా జోషి పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-చల్లపల్లి : స్థానిక నిమ్మలతోటలోని శ్రీహరిహర పుత్ర అయ్యప్పస్వామి వారి ఆలయ అష్టమ వార్షికోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఉదయం ముద్రాంగ అర్చన, పంచహారతి, శేమేళి, గణపతిహోమం, అయ్యప్పస్వామికి అష్టాదశ కలశాభిషేకం, అన్నాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు భాను నంబూద్రిచే జరిగాయి. ఆలయ వ్యవస్థాపకులు అన్నవరపు పాండురంగారావు, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, కమిటీ పెద్దలు మార్గాని చంద్రశేఖరరావు, ఆకుల ధనుంజయరావు, తుమ్మల వెంకటేశ్వరరావు, ముసంగి శివ తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు, యువనేత మండలి వెంకట్రామ్ అయ్యప్పస్వామిని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, రావులపల్లి పండు గురుస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు భాను నంబూద్రి, అన్నవరపు పాండురంగారావు, ఆకుల పృథ్వి తదితరులు వెంకట్రామ్ను ఆలయ మర్యాదలతో సత్కరించారు. వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు అన్నసమారాధన జరిగింది. సుమారు ఐదు వేల మంది భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

నీటి సంఘలకు కాల్వ పనులు అప్పగించాలి :

విశాలాంధ్ర – గుడివాడ : గుడివాడలో నియోజకవర్గంలో కాలువల్లో నీరు ప్రవహించే పనులు నీటి సంఘాలకే అప్పగించాలి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల్లో అయన మాట్లాడుతూ కాలువల్లో నీరు సక్రమంగా ప్రవహించే పనులు నీటి సంఘాలకే అప్పగిస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు సభలో మాట్లాడుతూ 2014-19 టిడిపి పాలనలో స్థానికంగా ఉన్న రైతుల భాగస్వామ్యంతో నీటి సంఘాల ఆధ్వర్యంలో పనులు సజావుగా జరిగేవన్నారు. 2019-24 కాలంలో నీటి సంఘాలను రద్దు చేయడంతో ఇరిగేషన్ వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే 60 వేల మంది రైతుల భాగస్వామ్యంతో తిరిగి నీటి సంఘాలను పునరుదించినట్లు తెలిపారు.

నేడు ఉచిత మెగా వైద్యశిబిరం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలంలోని వేమిరెడ్డిపల్లికి చెందిన మానసకృష్ణ భారత్ గ్యాస్ ఏజెన్సీస్, విస్సన్నపేటకు చెందిన నిర్మలసాయి టైల్స్, రామ్సాయి పెయింట్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు సంస్థల యజమానులు నెక్కలపు సుబ్బారావు, జువ్వా అప్పారావు తెలిపారు. చిన్న అవుట్పల్లి గ్రామానికి చెందిన పిన్నమనేని సిద్ధార్థ వైద్య విద్యాలయానికి చెందిన వైద్యనిపుణులు ఈ శిబిరంలో పాల్గొని రోగులకు ఉచిత సేవలు, మందులు అందజేస్తారని వారు తెలిపారు. గ్రామంలోని సహకారసంఘ భవనం ఆవరణలో ఉదయం 10గంటల నుంచి జరిగే ఈ శిబిరంలో సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

రేపు సిద్ధార్థ స్వర్ణోత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ: సిద్ధార్థ విద్యాసంస్థల 50 సంవత్సరాలను పురస్కరించుకుని ఈ నెల 7వ తేదీన స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అధ్యక్షుడు మలినేని రాజయ్య తెలిపారు. బుధవారం మొగల్రాజపురం పిబి సిద్ధార్థ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ స్వర్ణోత్సవాలలో భాగంగా పోస్టల్ కవర్ ఆవిష్కరస్తామని, ప్రత్యేక పోస్టల్ స్టాంపు విడుదల చేస్తామని ప్రకటించారు. 7వ తేదీ నుంచి డిసెంబర్ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ మమిడాల జగదీష్ కుమార్ విచ్చేస్తున్నారని తెలిపారు. కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు మాట్లాడుతూ 1975లో విజయవాడలో పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ, జూనియర్ కళాశాలలు, ఉయ్యూరులో ఏ.జి. అండ్ ఎస్.జి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఒకేసారి ప్రారంభమై విజయవంతంగా అయిదు దశాబ్దాల మైలురాయిని దాటడం గర్వకారణంగా ఉందన్నారు. సంయుక్త కార్యదర్శి నిమ్మగడ్డ లలితప్రసాద్ మాట్లాడుతూ విద్యారంగానికే సిద్ధార్థ పరిమితం కాకుండా కళ, సామాజిక రంగాలకు కూడా విస్తరించిందన్నారు. సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ పి.వి. రావు మాట్లాడుతూ విద్యాసేవలో రాష్ట్రంలోనే వినుతికెక్కిన వి.ఆర్. సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల 2024లో డీమ్డ్ యూనివర్సిటీ హోదా సాధించిందన్నారు.జగదీష్ కుమార్ కానూరులో అకడమిక్, అడ్మినిస్ట్రేషన్ భవనాలకు భూమిపూజ చేస్తారని, వై.వి. రావు సిద్ధార్థ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభిస్తారని, సాయంత్రం నాలుగున్నరకు పి.బి. సిద్ధార్థ కళాశాల కళావేదికపై జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని స్వర్ణోత్సవాల లోగో ఆవిష్కరిస్తారని, టీజర్ విడుదల చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అకాడమీ సంయుక్త కార్యదర్శి సూరెడ్డి విష్ణు, సిద్ధార్థ హయ్యర్ ఎడ్యుకేషన్ డీమ్డ్ వర్సిటీ ప్రో ఛాన్సలర్ ఆచార్య రత్నప్రసాద్, పి.బి. సిద్ధార్థ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ పాల్గొన్నారు.

టొయోటా నుంచి ఎంటి గ్రేడ్ లెజెండర్ 4X4

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): అధిక పనితీరు, సాహసోపేతమైన, స్టైలిష్ ఎస్యూవీలకు పెరుగుతున్న డిమాండ్ను తీర్చటానికి, టొయోటా కిర్లోస్కర్ మోటార్, టొయోటా లెజెండర్ 4×4 యొక్క మాన్యువల్ ట్రాన్స్మిషన్ వేరియంట్ను ప్రవేశపెట్టింది. థ్రిల్ కోరుకునే డ్రైవింగ్ ప్రేమికుల కోసం రూపొందించబడిన ఈ కొత్త వేరియంట్, శక్తి, లగ్జరీ, అత్యాధునిక సాంకేతికత యొక్క పరిపూర్ణ సమ్మేళనాన్ని అందిస్తుంది. 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్మిషన్ ఖచ్చితత్వాన్ని పెంచుతుంది. టొయోటా యొక్క అధునాతన టెక్నాలజీ డ్రైవర్లకు విభిన్న ఆఫ్-రోడ్ ఎస్కేప్లకు ఆదర్శవంతమైన సహచరుడిగా చేస్తుంది. లెజెండర్ 4×4 ఎంటి బుకింగ్ కోసం సమీప టొయోటా డీలర్షిప్ను సందర్శించవచ్చు లేదా టొయోటా భారత్ వెబ్సైట్లో ఆన్లైన్లో బుక్ చేసుకోవచ్చు.

సందడిగా సరాగాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో ఎస్ కే పి వి హిందూ హైస్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంత్యాక్షరి పోటీ ఆద్యంతం సరదాగా, సందడిగా సాగింది. హిందూ హై స్కూల్ కమిటీ అనుబంధ విద్యాసంస్థల్లోని మహిళా ఉద్యోగులకు నిర్వహించిన ఈ పోటీల్లో మొత్తం 15 జట్ల నుంచి 150 మంది మహిళలు పాల్గొన్నారు. అలనాటి పాత చిత్రాల నుంచి ఈనాటి చిత్రాల వరకు వచ్చిన పాటల్ని మహిళలు గానం చేసి ప్రతిభను ప్రదర్శించారు. బహుమతి ప్రధానోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హిందూ హై స్కూల్స్ కమిటీ అధ్యక్షుడు టి శేషయ్య మాట్లాడుతూ మహిళల్లో అనంతమైన ప్రతిభ దాగి ఉందని, వారిని ప్రోత్సహిస్తే ఊహించని విజయాలు సాధిస్తారు అన్నారు. తమ గ్రూప్ సంస్థల్లో 70 శాతం మంది మహిళా ఉద్యోగులే ఉన్నారని చెప్పారు. కేబీఎన్ కళాశాల కార్యదర్శి డాక్టర్ టి శ్రీనివాసు మాట్లాడుతూ సృజనాత్మక శక్తి వైవిధ్యం మహిళల్లో ఉన్నత స్థాయిలో ఉంటుందన్నారు. మహిళలేని సమాజం మనుగడ సాధించలేదన్నారు. చిట్టూరి హై స్కూల్ అధ్యక్షుడు ఆనంద రామ సుధాకర్, కార్యదర్శి సామ మణికంఠ, హిందు హై స్కూల్ కమిటీ కోశాధికారి గోళ్ళ బాబా విజయ్ కుమార్, కమిటీ సభ్యులు మద్ది సుబ్బారావు, ఉసిరిక ఉమామహేశ్వరరావు, డోగిపర్తి సుజాత తదితరులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు మాడుగుల వరప్రసాద్, గుండా గంగాధర్ పోటీలు నిర్వహించారు.

7 నుండి న్యూ జెన్-టికేడ్ ఫర్ సస్టైనబుల్ అంతర్జాతీయ సదస్సు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఎల్ఈఏపి), ఎంఎస్ఎంఈ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి ఈ నెల 7 నుండి 9 వరకు(3 రోజులు) నగరంలో హోటల్ నోవాటెల్లో న్యూ జెన్ – టికేడ్ ఫర్ సస్టైనబుల్ ఎంటర్ప్రైజెస్ అనే అంశంపై అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామని ఎల్ఈఏపి మేనేజింగ్ కమిటీ సభ్యులు ఏ.దుర్గాభవానీ తెలిపారు. బుధవారం గాంధీనగర్లోని ప్రెస్క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రధానంగా స్థిరమైన వ్యాపార వృద్ధి,ఆవిష్కరణలు, ప్రపంచ వాణిజ్య అవకాశాలను అన్వేషించడానికి ఈ సమావేశం ఎంఎస్ఎంఈ పరిశ్రమల నాయకులు, విధాన రూపకర్తలు,అంతర్జాతీయ నిపుణులను ఒకచోట చేర్చుతుందన్నారు. ఈ ఈవెంట్ టెక్నాలజీని ఉపయోగించుకోవడం, గ్రీన్ ఎంటర్ప్రైజెస్ ప్రోత్సహించడం, మహిళా వ్యవస్థాపకతను బలోపేతం చేయడంపై దృష్టి పెడుతుందన్నారు. కాన్ఫరెన్స్ లో ఆటోమేషన్, టెక్నాలజీ ద్వారా ఎంఎస్ఎంఈ సామర్థ్యాన్ని పెంచడం, సర్క్యులర్ & గ్రీన్ ఎకానమీని ప్రోత్సహించడం- పునరుత్పాదక ఇంధన పరిష్కారాలు,వనరుల నిర్వహణ, వ్యాపార స్థిరత్వం కోసం ఎ1,ఆటోమేషన్ను ప్రోత్సహించడం,ఫుడ్ ప్రాసెసింగ్, న్యూట్రిషన్ ఎంటర్ప్రైజెస్ను బలోపేతం చేయడం,గ్లోబల్ మార్కెట్లు, బ్రాండింగ్ ,ఈ-కామర్స్ యాక్సెస్ను విస్తరిస్తోంది,మహిళా పారిశ్రామికవేత్తలను ప్రేరేపించడం,దక్షిణాసియా సహకారాన్ని సులభతరం చేయడం వంటి ఉంటాయన్నారు. ఈ సదస్సును ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిస్తారని ఇంకా అనేక మంది మంత్రులు,ప్రజాప్రతినిధులు,మహిళా పారిశ్రామికవేత్తలు తరలి వస్తారన్నారు.త్రి ఒక్కరు అల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జ్యోతిరవి,కనకదుర్గా,తదితరులు పాల్గొన్నారు.

ఆలపాటి విజయంపై హర్షం

విశాలాంధ్ర-యద్దపాడు : కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘనవిజయంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మండల ఎన్నికల ప్రచార కార్యదర్శి ఉడతా వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది అధికార కూటమి అమలుచేస్తున్న సంక్షేమంపై ప్రజల తీర్పు అని పేర్కొన్నారు.

నేటి నుంచి గుడారాల పండుగ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఈ నెల 6వ తేదీ నుంచి 9వ తేదీ వరకు లేమల్లె గ్రామంలోని హోసన్నా దయాక్షేత్రంలో 48వ గుడారాల పండుగ నిర్వహిస్తున్నట్లు ఫాస్టర్ అనిల్ కుమార్ తెలిపారు. బుధవారం దయాక్షేత్ర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హోసన్నా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు ఏసన్న లేమల్లె నుంచే దైవ సేవ ప్రారంభించారన్నారు. ఇక్కడ 1977లో తొలి గుడారాల పండుగను నిర్వహిం చినట్లు గుర్తు చేశారు. బుధవారం సాయంత్రం మందిరాన్ని ప్రారంభించడం జరుగుతుందని, పండుగకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల నుంచి విశ్వాసులు, ఫాస్టర్లు పాల్గొని దైవ ఆశీస్సులు పొందుతారని తెలిపారు. సుమారు 10 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ఏర్పాట్లు ఘనంగా చేసినట్లు తెలిపారు.

జగన్‌కు ప్రజల గుణపాఠం

విశాలాంధ్ర-వినుకొండ : అధికారంలో ఎవరు ఉండాలో నిర్ణయించేది ప్రజలేనని, ప్రజలు జగన్‌ను సీఎంగా అనర్హుడిగా భావించి కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చారని అన్నారు. జీవితకాలానికి సరిపడేలా ప్రజలు గుణపాఠం చెప్పినా పవన్ కల్యాణ్ విషయంలో జగన్‌కు ఇంకా సిగ్గు రాలేదని, పవన్ కల్యాణ్ "జగన్‌ను పాతాళానికి తొక్కుతా" అని చెప్పి చూపించారని గుర్తు చేశారు. ప్రతిపక్ష హోదా కూడా రాదని తెలిసి జగన్ డ్రామాలు ఎందుకు ప్రశ్నించారు. 40 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్న జగన్ హయాంలో నిరుద్యోగం ఎందుకు పెరిగిందని నిలదీశారు. ప్రజలు తమ అసంతృప్తిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో చూపించి పట్టభద్రులను టీడీపీకి ఓటు వేయించారని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రకటించారు.

పెరిగిన పగటి ఉష్ణోగ్రతలు

విశాలాంధ్ర-తాడికొండ : వేసవికాలం సమీపించింది. రోజురోజుకు పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ప్రస్తుత కాలం వేసవిని తలపిస్తుంది. ఉష్ణోగ్రతతో పాటు ఉక్కపోత ఉంటుంది. వేసవి తీవ్రతకు ప్రజలు తలడిల్లిపోతున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి మూడు గంటల వరకు ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. ప్రజలు ఇంటి నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఇంటికి పరిమితం అవుతున్నారు. ఐదు గంటలు దాటితేనే బయటకు వస్తున్నారు. వేడిమికి తట్టుకోలేక కూలర్లు, ఏసీలను ఆశ్రయిస్తున్నారు. బుధవారం పగటి ఉష్ణోగ్రత 39 డిగ్రీల సెల్సియస్ నమోదైంది.

వస్త్రాలు, బియ్యం పంపిణీ

విశాలాంధ్ర-తెనాలి : నిరుపేద గిరిజనులకు సాయం చేయడాన్ని దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నానని మా-ఏపీ వ్యవస్థాపకులు దిలీప్‌రాజా అన్నారు. తెనాలి మూడు కాలవగట్లపైన, చెట్లకింద, పాముల పుట్టల పక్కన నిరాశ్రయులుగా జీవిస్తున్న గిరిజనులకు బుధవారం ఫర్ ది లీస్ట్ దేమ్ ట్రైబల్ మినిస్ట్రీ తరపున వస్త్రాలు, బియ్యం పంపిణీ చేశారు. ప్రభుత్వం నిరాశ్రయు లకు శాశ్వత ప్రతిపాదికన పక్కా గృహాలు ఏర్పాటు చేయాలని మనవి చేశారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ రావూరి అంజలి, రావూరి సురేష్‌బాబు, దర్శకులు మణివరన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్ష అట్టల పంపిణీ

విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహాత్మాగాంధీ విద్యాభివృద్ధి ట్రస్టు చైర్మన్, సీపీఐ సీనియర్ నాయకుడు తెలనాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో పల్నాడు ప్రాంతంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 1050 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నెల 17 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. దాంతో కళాశాల విద్యాభివృద్ధి ట్రస్టు సభ్యుల సహకారంతో అట్టలను ఇస్తున్నారు. దీనిలో భాగంగానే బుధవారం రామాపురం, ముత్యాలంపాడు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు అందజేశారు. మిగతా చోట్ల పంపిణీ ప్రక్రియ కూడా నాలుగైదు రోజుల్లో పూర్తి చేస్తామని తెలనాకుల సత్యనారాయణ చెప్పారు. వాటిలో తంగెడ, దాచేపల్లి, కేసానపల్లి, మాదినపాడు, గామాలపాడు, పెదగార్లపాడు, పిన్నెల్లి, మాచవరం, బ్రాహ్మణ పల్లి, తుమ్మల చెరువు, పెదకొదమగుండ్ల తదితర గ్రామాలతో పాటు నారాయణపురంలోని పొలు చర్చి పరిధిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కూడా అందజేస్తామని తెలనాకుల సత్యనారాయణ తెలిపారు. తాజాగా జరిగిన పంపిణీ కళాశాల అధ్యాపకుడు బొబ్బిలి వెంకటేశ్వర్లు, రెండు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీసుల వేధింపుల కారణంగా

వైసీపీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ నియోజకవర్గంలోని ఉమ్మడివరం గ్రామానికి చెందిన షేక్ రఫీ, గత కొన్ని రోజులుగా పోలీసుల వేధింపులు భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశారు. రఫీ, వైఎస్సార్ సీపీ కార్యకర్తగా ఉంటూ, స్థానిక టీడీపీ నాయకుల పట్ల చేసిన వ్యాఖ్యల కారణంగా పోలీసుల వద్ద పలు వేధింపులు ఎదుర్కొన్నాడు. పోలీసులు అతడిని నిరంతరం స్టేషన్‌కు పిలిపించి, మానసికంగా వేధించి, దారుణంగా కొట్టారని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల, రఫీని ఎస్ ఐ సత్యనారాయణ పోలీసు స్టేషన్‌కి పిలిపించి దారుణంగా అవమానించి చిత్రహింసలకు గురిచేశారని, టీడీపీ నాయకుల కాళుపట్టి క్షమాపణ అడగమని చెప్పినట్లు రఫీ వెల్లడించారు. ఈ తీవ్ర వేధింపుల కారణంగానే, రఫీ మనస్తాపానికి గురై, పురుగుల మందుతాగి ఆత్మహత్య యత్నం చేసుకున్నాడు. ఈ ఘటనపై స్పందించిన వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రఫీని పరామర్శించి, గత వైసీపీ ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు ఏవీ జరగలేదు. ఇప్పుడు పేదవాడిని ఇబ్బందులకు గురిచేస్తు న్నారు. రఫీకి న్యాయం జరగాలని, కోర్టు ద్వారా ప్రవేట్ కేసు వేసి రఫీ కుటుంబానికి వై. యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది అని అన్నారు.

టిబి యూనిట్ స్టాఫ్‌కు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు బహూకరణ

విశాలాంధ్ర- తెనాలి : గత రెండు రోజులుగా కాజా దగ్గర ఉన్న ఏపి హెచ్ ఆర్డి ఐ బిల్డింగ్‌లో జరిగిన స్టాఫ్ స్కిల్ లెవెల్-1 ట్రైనింగ్‌లో పాల్గొన్న గుంటూరు జిల్లా టిబి ఉద్యోగస్తులకు పార్టిసిపేట్ సర్టిఫికెట్ అందించడం జరిగిందని తెలిపారు. తెనాలి టిబి యూనిట్ నుంచి పాల్గొన్న ల్యాబ్ సూపర్వైజర్ ఎం.లక్ష్మి, టిబి యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్, టిబి హెల్త్ విజిటర్స్ వి.దిలిప్ కుమార్, భార్గవి, ల్యాబ్ టెక్నిషియన్ ఎల్.పావనిలకు సర్టిఫికెట్లు అందించారు. ఈ సర్టిఫికెట్లను టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ రీజనల్ కెపాసిటి బిల్డింగ్ మేనేజర్ ఫిలిప్, టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ స్టేట్ కెపాసిటి బిల్డింగ్ మేనేజర్ వరుణ్‌లు అందజేశారు. వారు మాట్లాడుతూ యా ట్రైనింగ్‌లో పాల్గొన్న వారందరూ తమ వృత్తిలో ఇక్కడ నేర్చుకున్న ప్రకారం సేవలందించాలన్నారు. క్షయ వ్యాధిని భారతదేశంలో లేకుండా చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్తులు కావాలని పిలుపునిచ్చారు. దేశం గెలుస్తుంది - క్షయ వ్యాధి ఓడిపోతుంది అని అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు.

నీటి సంఘాలకు కాల్వ పనులు అప్పగించాలి

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడలో నియోజకవర్గంలో కాలువల్లో నీరు ప్రవహించే పనులు నీటి సంఘాలకే అప్పగించాలి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల్లో అయన మాట్లాడుతూ కాలువల్లో నీరు సక్రమంగా ప్రవహించే పనులు నీటి సంఘాలకే అప్పగింస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు సభలో మాట్లాడుతూ 2014-19 టిడిపి పాలనలో స్థానికంగా ఉన్న రైతుల భాగస్వామ్యంతో నీటి సంఘాల ఆధ్వర్యంలో పనులు సజావుగా జరిగేవన్నారు. 2019-24 కాలంలో నీటి సంఘాలను రద్దు చేయడంతో ఇరిగేషన్ వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే 60 వేల మంది రైతుల భాగస్వామ్యంతో తిరిగి నీటి సంఘాలను పునరుదించినట్లు తెలిపారు.

రేపు సిద్ధార్థ స్వర్ణోత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ: సిద్ధార్థ విద్యాసంస్థల 50 సంవత్సరాలను పురస్కరించుకుని ఈ నెల 7వ తేదీన స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అధ్యక్షుడు మలినేని రాజయ్య తెలిపారు. బుధవారం మొగల్‌రాజపురం పిబి సిద్ధార్థ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ స్వర్ణోత్సవాలలో భాగంగా పోస్టల్ కవర్ ఆవిష్కరిస్తామని, ప్రత్యేక పోస్టల్ స్టాంపు విడుదల చేస్తామని ప్రకటించారు. 7వ తేదీ నుంచి డిసెంబర్ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ మమిడాల జగదీష్ కుమార్ విచ్చేస్తున్నారని తెలిపారు. కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు మాట్లాడుతూ 1975లో విజయవాడలో పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ, జూనియర్ కళాశాలలు, ఉయ్యూరులో ఏ.జి. అండ్ ఎస్.జి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఒకేసారి ప్రారంభమై విజయవంతంగా అయిదు దశాబ్దాల మైలురాయిని దాటడం గర్వకారణంగా ఉందన్నారు. సంయుక్త కార్యదర్శి నిమ్మగడ్డ లలితప్రసాద్ మాట్లాడుతూ విద్యారంగానికే సిద్ధార్థ పరిమితం కాకుండా కళా, సామాజిక రంగాలకు కూడా విస్తరించిందన్నారు. సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ పి.వి. రావు మాట్లాడుతూ విద్యాసేవలో రాష్ట్రంలోనే వినుతికెక్కిన వి.ఆర్. సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల 2024లో డీమ్డ్ యూనివర్సిటీ హోదా సాధించిందన్నారు. జగదీష్ కుమార్ కానూరులో అకడమిక్, అడ్మినిస్ట్రేషన్ భవనాలకు భూమిపూజ చేస్తారని, వై.వి. రావు సిద్ధార్థ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభిస్తారని, సాయంత్రం నాలుగున్నరకు పి.బి. సిద్ధార్థ కళాశాల కళావేదికపై జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని స్వర్ణోత్సవాల లోగో ఆవిష్కరిస్తారని, టీజర్ విడుదల చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అకాడమీ సంయుక్త కార్యదర్శి సూరెడ్డి విష్ణు, సిద్ధార్థ హయ్యర్ ఎడ్యుకేషన్ డీమ్డ్ వర్సిటీ ప్రో ఛాన్సలర్ ఆచార్య రత్నప్రసాద్, పి.బి. సిద్ధార్థ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ పాల్గొన్నారు.

టొయోటా నుంచి ఎంటి గ్రేడ్ లెజెండర్ 4×4

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అధిక పనితీరు, సాహసోపేతమైన, స్టైలిష్ ఎస్యూవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చటానికి, టొయోటా కిర్లోస్కర్ మోటార్, టొయోటా లెజెండర్ 4×4 యొక్క మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ వేరియంట్‌ను ప్రవేశపెట్టింది. థ్రిల్ కోరుకునే డ్రైవింగ్ ప్రేమికుల కోసం రూపొందించబడిన ఈ కొత్త వేరియంట్, శక్తి, లగ్జరీ, అత్యాధునిక సాంకేతికత యొక్క పరిపూర్ణ సమ్మేళనాన్ని అందిస్తుంది. 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ఖచ్చితత్వాన్ని పెంచుతుంది. టొయోటా యొక్క అధునాతన టెక్నాలజీ డ్రైవర్లకు విభిన్న ఆఫ్-రోడ్ ఎస్కేప్‌లకు ఆదర్శవంతమైన సహచరుడిగా చేస్తుంది.